www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 234 | శనివారం 27, ఏప్రిల్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00




# హారీష్ నీ సవాల్ స్వీకరిస్తున్నా..

ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉండి గన్ పార్క్ కి రాలేకపో యానని, అయినా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారి యర్స్‌తో సమవేశమైన ఆయన మీడియాతో మాట్లాడుతూ హరీష్ రావు సవాల్‌ను స్వీక రిస్తున్నట్లు ప్రకటించారు. పంద్రాగస్టులోపు రూ.2లక్షల రుణమాఫీ చేసి తీరుతామ న్నారు. హరీష్ రావు తన రాజీనామా లేఖను స్పీకర్ ఫార్మెట్ లో సిద్ధంగా ఉంచుకోవాలని రివర్స్ ఛాలెంజ్ చేశారు.

- పిచ్చి కాగితంపై కాదు..
- స్పీకర్ ఫార్మెట్‌లో రాజీనామా లేఖ సిద్ధం చేసుకో..
- ఆగస్ట్ 15వ తేది లోగా రెండు లక్షల రుణమాఫీ చేస్తా
- ఎన్నికల ప్రచారంలో ఉండి గన్ పార్క్‌కి రాలేకపోయా
- వివరణ ఇచ్చిన సిఎం రేవంత్ రెడ్డి

వార్త 2లో





## కాంగ్రెస్ నుంచి కడియంకు డబ్బులు

బీఆర్ఎస్ నుంచి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా గెలుపొంది పార్టీ మారిన కడియం శ్రీహరిపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ నుంచి కడియంకు భారీగా డబ్బులు అందాయని ఆరోపించారు. అవినీతితో వందల కోట్లు సం పాదించారని విమర్శించారు.

వార్త 2లో





# ఇదిగో నా రాజీనామా

- రాజీనామా డ్రామాలకు తెరతీసిన హరీష్ రావు
- గన్‌పార్క్ వద్ద లేఖతో హల్‌చల్
- సిఎం రాజీనామాతో రావాలని సవాల్

వార్త 2లో

# హరీష్ రావు డ్రామాలు కట్టిపెట్టు

- ఇదో కొత్త అగ్గిపెట్టె డ్రామా తప్ప మరోటి కాదు
- రాజీనామాను స్పీకర్ ఫార్మాట్‌లో ఇవ్వు
- రుణమాఫీ చేసి తీరుతాం..
- నీ రాజీనామాను తీసుకుంటాం
- హరీష్‌రావు సవాల్‌పై ఘాటుగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి

వార్త 2లో



## ప్రచారంలో దూసుకుపోతున్న వినోద్ మార్నింగ్ వాకర్స్‌తో భేటీ

వార్త 2లో



## పద్మారావు గౌడ్ ప్రజల మనిషి

### సేవలను కొనియాడుతూ కెటిఆర్ ట్వీట్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ప్రజాసేవే పరమావధిగా భావించే పద్మారావు గౌడ్.. మాస్ లీడర్ అనే పదానికి నిర్వచనమని, సికింద్రాబాద్ ప్రజల ఇంటి మనిషని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పజ్జన్న నాలుగు దశాబ్దాలుగా తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారని తెలిపారు. 2001 నుంచి ఉద్యమ నాయకుడు కేసీఆర్ వెంట నడుస్తూ హైదరాబాద్ మహానగరంలో గులాబీ జెండాని రెపరెపలాడిస్తున్నారని చెప్పారు. కార్పొరేటర్‌గా, ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ స్పీకర్‌గా.. పద్మారావు గౌడ్ సికింద్రాబాద్ ప్రజలకు, తెలంగాణ రాష్ట్రానికి ఎన్నో సేవలు అందించారని వెల్లడించారు. ఇప్పుడు సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్నారని చెప్పారు.



## ప్రజలను మభ్య పెట్టేందుకే రాజీనామాల చీకటి నాటకం .. రఘునందన్ రావు

వార్త 2లో



## శాంతికి విఘాతం కలిగిస్తున్న బిజెపి

వార్త 2లో

## మోదీ సర్కార్‌లో బడా పారిశ్రామికవేత్తలే బాగుపడ్డారు..



ప్రధాని నరేంద్ర మోదీ ఓటీవల ఎన్నికల ప్రచార సభల్లో ఉద్వేగానికి లోనవుతున్నారని, ఆయన వేదికపైనే కన్నీళ్లు కార్చే అవకాశం లేకపోలేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు.

వార్త 2లో

## కాంగ్రెస్, టీఎంసీల సిద్ధాంతం ఒక్కటే : ప్రధాని మోదీ

పశ్చిమ బెంగాల్‌లో టిఎంసి, కాంగ్రెస్ ఘర్షణ పడుతున్నట్లు నటి స్తున్నాయని, అయితే ఈ రెండు పార్టీల స్వభావం, సిద్ధాంతం ఒక్కటేనని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.



వార్త 2లో



వార్త 2లో

## జడ్చర్లలో కెసిఆర్‌కు మహిళల హారతి

# కాంగ్రెస్ నుంచి కడియంకు డబ్బులు

## మందకృష్ణ మాదిగా ఆరోపణలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ నుంచి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా గెలుపొంది పార్టీ మారిన కడియం శ్రీహరిపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ నుంచి కడియంకు భారీగా డబ్బులు అందాయని ఆరోపించారు. అవినీతితో వందల కోట్లు సంపాదించారని విమర్శించారు. ఆ సొమ్ముతో తన కూతురు కడియం కావ్యను లోక్‌సభ ఎన్నికల్లో గెలిపించుకోవడానికి ఓటుకు రూ.5 వేల నుంచి రూ.10 వేలు ఇవ్వబోతున్నాడని చెప్పారు. కూతురికోసం రూ.100 కోట్లు ఖర్చు పెట్టనున్నాడంటూ సంచలన ఆరోపణలు చేశారు. అవినీతిపరుడైన కడియంను ఈ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కుమార్తె కడియం కావ్య కోసం స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికార కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ పార్టీ ఆమెకు టికెట్ ఇచ్చినప్పటికీ.. దానిని కాదని హస్తం పార్టీ తీర్థంపుచ్చుకున్నారు. దీంతో వరంగల్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థిగా పార్టీ అధినే కేసీఆర్.. సుధీర్ మాదిగను ప్రకటించారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న వినోద్

## మార్నింగ్ వాకర్స్‌తో భేటీ

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

ఎన్నికల ప్రచారంలోకరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్వినూత్న ప్రచారంతో దూసుకెళ్తున్నారు. పొద్దున లేచింది మొదలు ఇల్లిల్లు తిరుగుతూ, అందరిని కలుస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. చేసిన అభివృద్ధి పనులు, చేయబోయే కార్యక్రమాలు వివరిస్తూ ఓట్లు అడుగుతున్నారు.ఊరువాడ, చేను, చెలక అనే తేడా లేకుండా అన్ని చోట్లకు వెళ్తూ అందరితో మమేకమవుతూ ప్రత్యర్థులకు అందనంత దూరంలో ప్రచారంలో దూసుకెళ్తున్నారు. తాజాగా శుక్రవారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌తో కలిసి మార్నింగ్ వాక్‌లో పాల్గొన్నారు. వాకర్లతో మాట్లాడి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యడు చల్లా హరిశంకర్, సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, కార్పొరేటర్లు తోట రాములు, ఐలేందర్ యాదవ్ నాయకులు కలర్ సత్తన్న, సత్తినేని శ్రీనివాస్, వొల్లాల శ్రీనివాస్ గౌడ్, బెజిగం మధు, చొక్కారపు చంద్రం, రవి నాయక్, కెమసారం తిరుపతి, జీఎస్ ఆనంద్,గూడెల్లి రాజకుమార్, అంజి యాదవ్ పాల్గొన్నారు.

# శాంతికి విఘాతం కలిగిస్తున్న బిజెపి

## అభివృద్ధిని ఊరూరా చాటాలన్న వేముల

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :**

దేశంలో మతం, కులం పేరిట కొందరు చిల్లర రాజకీయాలు చేస్తున్నారంటూ బిజెపిపై ఎమ్మెల్యే వేముల ప్రశాంత రెడ్డి మండిపడ్డారు. పదేళ్ల పాలనలో బిజెపి దేశానికి రాష్ట్రానికి చేసిందేమీ లేదని అన్నారు. పసుపుబోర్డుతో మోసం చేసిన అర్వింద్ మళ్లీ కొత్తగా ఏం చెబుతారని అన్నారు. అతన్ఇన నమ్మి మోసపోయిన రైతులు ముందుగా గుర్తించాలన్నారు. కెసిఆర్ చేసిన తెలంగాణ అభివృద్ధి ఇప్పుడు దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. బిజెపితో అందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నదన్నారు. కొందరు మతం మీద, కొందరు కులంపేరు మీద చిల్లరమల్లర రాజకీయాలు కోసం ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశం అన్ని మతాలను, అన్నీ కులాలను సమాంతరంగా ఆదరించే గొప్ప సంస్కృతి మనదన్నారు. దేశంలో ఎన్నో పెద్ద రాష్ట్రాలున్నాయి. మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక, గుజరాత్‌లు ఎప్పటి నుంచో రాష్ట్రాలుగా ఉన్నాయ్. వాటన్నింటిని అధిగమించి రాష్ట్ర తలసరి ఆదాయంలో మనం దాటిపోయాం అన్నారు. సంపద సృష్టిస్తూ పేదలకు పంచుతూ వచ్చిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. అయితే ఇవ్వాళ సాగు, తాగునీటికి కాంగ్రెస్ అపసోపాలు పడుతోందన్నారు. కట్టిన కాళేశ్వరాన్ని కూడా ఉపయోగించుకోలేక పోతున్నదని అన్నారు. గతంలో ఎటువంటి కరెంటు గోసలుండెనో తెలుసు. ఈ రోజు బ్రహ్మాండంగా 24 గంటలు కరెంటు అన్నిరంగాలకు ఇచ్చుకుంటున్నా మంటే అది కెసిఆర్ ఘనత అని అన్నారు. దానిని కూడా కాంగ్రెస్ సక్రమంగా చేపట్టడం లేదన్నారు. ధ్యానం పండించడంలో నెంబర్ వన్ స్థాయికి ఎదుగుతున్నాం అంటే సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే అన్నారు. బిఆర్ఎస్‌కు తిరుగులేదని..మీరిచ్చే దీవెన, మీరిచ్చే ఆశీస్సులు.. బలంతో మళ్లీ కెసిఆర్ మీకు అండగా ఉండి పోరాడుతారని అన్నారు. దేశానికే తలమానికంగా ఉండేలా రాష్ట్రం ఇప్పుడు అధ్వాన్నంగా తయారు అయ్యిందన్నారు. బిఆర్ఎస్ శ్రేణులు పార్టీని విజయ తీరానికి ముందుకు తీసుకుని వెళ్లాలని అన్నారు. కెసిఆర్ ప్రజా సంక్షేమంపై చర్చ చేయాలన్నారు.

# ప్రజలను మభ్య పెట్టేందుకే రాజీనామాల చీకటి నాటకం .. రఘునందన్ రావు

**నిజాంపేట, అక్షిత ప్రతినిధి :**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం రోడ్డు షో కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రఘునందన్ రావును మండల బీజేపీ నాయకులు డోలు చప్పులు కోలాట ఆటపాటల మధ్య మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే అన్నారు. రేవంత్ రెడ్డి, హరీష్ రావు లు లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్నందున నేను రాజీనామా చేయాల్నా నువ్వు రాజీనామా చేయాలనే దొంగ నాటకానికి తెర లేపుతున్నట్టుందన్నారు. తెలంగాణ ప్రజలను మభ్య పెట్టేందుకు చీకట్లో రాజీనామా అనే కొత్త నాటకానికి వెలుగులోకి తీసుకొస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలను మర్చిపో యారన్నారు.

# ఇటలీ బీజాలున్న కాంగ్రెస్‌ను తరిమేద్దాం

## కేసీఆర్‌ను బొంద పెడుదాం..బండి సంజయ్

**కరీంనగర్ : అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీవి ఇటలీ బీజాలు అని కరీంనగర్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. శుక్రవా రం కరీంనగర్ జిల్లా మానకొండూరులో బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత సమ్మేళనంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని ఏ ఏ హ్యూమ్ అనే బ్రిటిష్ వ్యక్తి స్థాపిం చారన్నారు. ఐఎన్సీ అంటే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదని ఇటలీ నేషనల్ కాంగ్రెస్ అన్నారు. స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెట్టిన మహనీయుడు మహాత్మా గాంధీ లోని గాంధీ పేరును తగిలించుకొని ప్రస్తుతం కాంగ్రెస్ పెద్దలు ఆయన ఆత్మను క్షోభకు గురి చేస్తున్నాయన్నారు. హిందూ ధర్మం కోసం పోరాడే భారతీయ జనతా పార్టీని బ్రిటిష్ పార్టీ అని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం సిగ్గుచేటు అన్నారు. అసలైన దేశభక్తుడు అటల్ బిహారీ వాజ్?పేయి బీజేపీని ప్రారంభించారని, అలాంటి చరిత్ర ఉన్న పార్టీ తమది అన్నారు.

# ఇదిగో నా రాజీనామా

## రాజీనామా డ్రామాలకు తెరతీసిన హరీష్ రావు

## గన్‌పార్క్ వద్ద లేఖతో హల్‌చల్

## సిఎం రాజీనామాతో రావాలని సవాల్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



ఎన్నికల వేళ ఎండలకు తోడు రాజకీయ ప్రచారం కూడా వేడెక్కిస్తోంది. తాజాగా బిఆర్ఎస్ మరో డ్రామాకు తెరతీసింది. పదేళ్లపాటు అధికారంలో ఉండి అప్పులు చేసిన దానికి సమాధానం చెప్పకుండా, కాళేశ్వరం అవినీతిపై మాట్లాడకుండా..ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గాలపై పెదవి విప్పకుండా మిన్నకుండా కొత్త డ్రామాలు చేస్తోంది. తాజాగా రైతురుణమాఫీ చేయాలంటూ ఇదిగో నా రాజీనామా అంటూ బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు బయలుదేరారు. గత నాలుగు నెలలుగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను నిలదేయడమే లక్ష్యంగా.. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునే ఎత్తుగడలతో సాగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయకుండా ప్రజలను పార్టీ మోసగించిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బాండు పేపర్లు, సోనియా పేరుతో లేఖ ఇచ్చి మాట తప్పారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజీనామా పత్రంతో హైదరాబాద్ కోకాపేటలోని తన నివాసం నుంచి అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. బాండ్లకు కాలం చెల్లిందని సీఎం రేవంత్ రెడ్డి దేవుడిపై ప్రమాణాలు చేస్తున్నారని విమర్శించారు. తన ఎమ్మెల్యే పదవి కంటే ప్రజలకు మేలు జరిగితే మంచిదేనని చెప్పారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ, 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరులో ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పడం బోగస్ అని విమర్శించారు. తాను రాజీనామా పత్రంతో అమరుల స్తూపం వద్దకు వస్తున్నాని, సీఎం రేవంత్ రెడ్డి కూడా వచ్చి తన చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆగస్టు 15 లోపు రుణమాఫీ, ఆరు హామీలు అమలు చేయాలన్నారు. అలాచేసినట్లయితే తన పదవికి రాజీనామా చేస్తానని, రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రేవంత్ రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో గన్‌పార్క్‌కు బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. అయితే గన్‌పార్క్ వద్ద ఎక్కువ మంది గుమికూడ వద్దంటూ పోలీసులు వారిని అక్కడి నుంచి బయటకు పంపివేసారు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. గన్‌పార్క్‌కు వద్దకు తమను అనుమతించకపోవడంతో అసెంబ్లీ వద్ద ఆందోళన చేసేందుకు బీఆర్ఎస కార్యకర్తలు సిద్ధమయ్యారు. దీంతో అక్కడి నుంచి కూడా వారిని బలవంతంగా పంపించివేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించి తన రాజీనామా పత్రంతో అమరుల స్తూపం వద్దకు వచ్చానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. దేవుళ్లపై ప్రమాణాలు చేసి ప్రజలను మోసంచేసేందుకు సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిజమైతే గన్‌పార్క్ వద్దకు ముఖ్యమంత్రి రావాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో ఆయన హరీశ్ రావు అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్దకు వచ్చారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇద్దరి రాజీనామా పత్రాలను మేధావుల చేతుల్లో పెడదామన్నారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ, ఆరు గ్యారంటీలు అమలు చేయాలన్నారు. హామీలు అమలు చేస్తే తన రాజీనామా లేఖను స్పీకర్‌కు ఇవ్వాలని చెప్పారు. అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి తన రాజీనామా లేఖను గవర్నర్‌కు ఇవ్వాలన్నారు. రాజీనామాకు ముందుకు రావట్లేదంటే ప్రజలను మోసగించినట్లేనని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయించడమే తమ కర్తవ్యమని వెల్లడించారు. ఆరు గ్యారంటీలపై తొలి సంతకం పెడతామని మోసగించారని చెప్పారు. ప్రజలను మోసం చేసినందుకుగాను బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# హరీష్ నీ సవాల్ స్వీకరిస్తున్నా..

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మోసం చేయాలనుకునే ప్రతీసారి హరీష్‌కు అమరవీరుల స్థూపం గుర్తొస్తది అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావుత గన్‌పార్క్ వద్దకు రావడంపై సీఎం స్పందిస్తూ... హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపమన్నారు. ఇన్నాళ్ల ఎప్పుడైనా అమరుల స్థూపం దగ్గరకు వెళ్లారా? అని ప్రశ్నించారు. చాంతాడంత లేఖ రాసుకొచ్చి రాజీనామా లేఖ అంటున్నారని.. రాజీనామా లేఖ అలా ఉండదని చెప్పుకొచ్చారు. హరీష్ తన మామ చెప్పిన సీస పద్యమంతా లేఖలో రాసుకొచ్చారంటూ సెటైర్ విసిరారు. స్పీకర్ ఫార్మాట్‌లో లేకుంటే రాజీనామా లేఖ చెల్లదన్నారు. హరీష్ రావు తెలివి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. హరీష్ తెలివి మోకాళ్లలో కాదు... అరికా ళ్లలోకి జారినట్టుందంటూ వ్యాఖ్యలు చేశారు. హరీష్.. ఇప్పటికీ చెబుతున్నా.. నీ సవాల్‌ను ఖచ్చితంగా స్వీకరిస్తున్నాం. పంద్రాగస్టులోగా రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతాం. నీ రాజీనామా రెడీగా పెట్టుకో అంటూ మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. పార్టీ నాయకులు, ప్రజలకు కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలు అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తు న్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హరీశ్‌రావు మోసానికి ముసుగు అమరవీరుల స్తూపం. మోసం చేయాలను కున్న ప్రతిసారీ ఆయనకు స్తూపం గుర్తొస్తుంది. హరీశ్ సవాల్‌ను స్వీకరించా.. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తానని చెప్పా. ఆ తేదీ తర్వాత సిద్దిపేటకు ఆయన శని వదిలిపోతుందన్నారు. రుణమాఫీ చేయలేకపోతే మాకు అధికా రమెందుకు? దానికి రూ.30-40వేల కోట్లు అవుతుంది. కాళేశ్వరంలో మీరు దోచుకున్న రూ.లక్ష కోట్ల కంటే అది ఎక్కువా? హైదరాబాద్ చుట్టూ ఆక్రమించుకున్న వేలాది ఎకరాల కంటే ఎక్కువా?' అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇకపోతే లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో 14 సీట్లలో విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నిమిషం అలర్ట్‌గా ఉండాలన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలతో జరిగిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా భాజపా, భారాసపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా కార్యకర్తల రెక్కల కష్టంతో ఏర్పడిన ప్రభుత్వమిదని.. దాన్ని వారే కాపాడుకోవాలన్నారు. రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ సెమీఫైనల్స్ మాత్రమే. ఇప్పుడు ఫైనల్స్ ఆడుతున్నాం. సెమీస్‌లో బంగ్లాదేశ్ జట్టు లాంటి కేసీఆర్‌ను ఓడించాం. ఇప్పుడు పాకిస్థాన్ జట్టు లాంటి మోదీతో కొట్లాడాలి. భాజపా నేతలు అమిత్‌షా, జేపీ నడ్డా సహా ముఖ్యనేతలు తెలంగాణపై ముప్పేట దాడి చేస్తున్నారు. ప్రభుత్వ ఏజెన్సీలను ఉపయోగిస్తున్నారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారు. ఇలాంటి అంశాలను సమయస్ఫూర్తితో తిప్పికొట్టాలి. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి. భాజపాది ఆర్ఎస్ఎస్ భావజాలం.. దేశంలో రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారు. కష్టపడి తెచ్చిన ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నారు. రేవంత్ లేకపోతే చాలు.. ఎవరైనా ఫర్వాలేదు అనే పరిస్థితికి భారాస నేతలు వచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో 12 సీట్లలో గెలిపిస్తే ఏడాదిలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ అంటున్నారు.. అదెలా సాధ్యం?ఇక్కడ అల్లాటప్పాగా కూర్చున్నామా? తండ్రి పేరు చెప్పుకొని కుర్చీలోకి వచ్చామా? ఇలాంటి వాటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొట్టాలని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ఎన్నికలు దేశానికి అత్యంత అవసరం. రిజర్వేషన్లు రద్దు చేయాలనే ఉద్దేశంతోనే 400 సీట్ల నినాదాన్ని భాజపా చేస్తోంది. రిజర్వేషన్లు రద్దు చేసి ప్రభుత్వరంగ సంస్థలను అదానీ, అంబానీలకు అమ్మేసే కుట్ర జరుగుతోంది.

# హరీష్ రావు డ్రామాలు కట్టిపెట్టు

## ఇదో కొత్త అగ్గిపెట్టె డ్రామా

## తప్ప మరోటి కాదు

## రాజీనామాను స్పీకర్ ఫార్మాట్‌లో ఇవ్వు

## రుణమాఫీ చేసి తీరుతాం..నీ రాజీనామాను తీసుకుంటాం

## హరీష్‌రావు సవాల్‌పై ఘాటుగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పదేళ్లుగా ఆడిన నాటకాలు రక్తి కట్టాయని, ఇప్పుడు మరో కొత్త నాటకానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తెరతీసారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు. రాజీనామా ఎలా చేయాలో కూడా తెలియకుండా డ్రామాలు ఆడారాని అన్నారు. హరీష్ వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి కోమటిరెడ్డి శుక్రవారం మాట్లాడుతూ.. హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీలో చిన్న ఎమ్మెల్యే అని, ఆయన స్వేచ్ఛగా అమరవీరుల స్థూపం దగ్గరికి వచ్చారంటే ప్రజాస్వామ్య తెలంగాణ వచ్చినట్లు అర్థమని అన్నారు. హరీష్ రాజీనామా స్పీకర్ ఫార్మాట్ లో లేదని.. అగ్గిపెట్టె నాటకం లాగా ఆయన ఇంకో నాటకానికి తెర లేపారని విమర్శించారు.ఆగస్టు 15వ తేదీలోపు రైతుల రుణమాఫీ చేస్తామని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు ఓ గుమాస్తా అని, మాట్లాడాల్సింది ఆయన కాదని, కేసీఆర్ మాట్లాడాలని అన్నారు. హరీష్ రావు వాఖ్యలకు విలువ లేదని.. మేము రుణమాఫీ చేస్తే బీఆర్ఎస్‌ను రద్దు చేస్తారా? అని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. హరీష్ రావు అమరవీరుల స్తూపం వద్దకు రావడంతో అపవిత్రం అయిందన్నారు. కాంగ్రెస్ చేసేదే చెబుతుందని.. చెప్పిందే చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఆగస్టు 15వ తేదీ లోపు ఏకకాలంలో రైతు ఋణమాఫీ చేసి, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే తాను తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని.. మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేయనని.. తనకు పదవులు ముఖ్యం కాదని హరీష్ రావు అన్నారు. రైతు రుణమాఫీ, ఇచ్చిన హామీలు చేయకపోతే రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేస్తారా..? ప్రశ్నించారు. ఈ విషయాలపై తాను శుక్రవారం అసెంబ్లీ ముందు ఉన్న అమరుల స్థూపం వద్దకు చర్చకు వస్తానని.. సీఎం రేవంత్ కూడా రావాలని హరీష్ రావు అన్నారు. ఈ క్రమంలో రాజీనామా లేఖ ఎలా ఉంటుందో హరీశ్ కు తెలియదా అని మంత్రి ప్రశ్నించారు. హరీశ్ మాటలు జనం నమ్మడం లేదని బీఆర్ఎస్ హయాంలోనే హరీశ్ మాటలు చెల్లలేదని విమర్శించారు. రుణమాఫీ చేస్తామని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని చెప్పారు. యూపీఏ హయాంలో దేశ వ్యాప్తంగా రుణమాఫీ అయ్యిందని తెలిపారు. పేదలకు ఉపయోగపడాలని ఉపాధి హామీ పథకం తెచ్చారని చెప్పారు. చెప్పిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందని అన్నారు. ఆ విషయం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఒప్పుకున్నారని తెలిపారు.

# మోదీ సర్కార్‌లో బడా పారిశ్రామికవేత్తలే బాగుపడ్డారు.. రాహుల్ గాంధీ

**హైదరాబాద్: అక్షిత ప్రతినిధి :**

ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల ఎన్నికల ప్రచార సభల్లో ఉద్వేగానికి లోనవుతున్నారని, ఆయన వేదికపైనే కన్నీళ్లు కార్చే అవకాశం లేకపో లేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. గత పదేండ్లుగా ప్రధాని మోదీ పేదల సొమ్మును వారి నుంచి లాగేసుకుంటున్నారని ఆరోపించారు. కర్నాటకలోని బీజాపూర్‌లో శుక్రవారం జరిగిన ర్యాలీని ఉద్దేశించి రాహుల్ మాట్లాడుతూ దేశంలో 70 కోట్ల మంది జనాభా వద్ద ఉన్న ఆస్తికి సమానమైన సంపదను మోదీ కేవలం 22 మంది బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టారని అన్నారు.దేశంలో కేవలం ఒక శాతం మంది 40 శాతం సంపదను నియంత్రిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యో గం, ధరల మంటను నియంత్రించి ఆర్థిక వ్యవస్థలో అందరినీ భాగ స్వాములను చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధాని మోదీ బిలియనీర్లకు నిధులు కట్టబెడితే తాము దేశంలోని పేదలకు నగదును అందచేస్తామని భరోసా కల్పించారు.కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీలన్నింటినీ అమలు చేసిందని అందుకే రాష్ట్ర ప్రజలు అధిక ప్రయోజనాలు పొందుతున్నారని అన్నారు. ప్రధాని మోదీ కేవలం కొద్దిమందిని బిలియనీర్లను చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది ప్రజలను లక్షాధికారులుగా తయారుచేస్తుందని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో రెండో దశలో భాగంగా ఇవాళ కర్నాటకలోని 14 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. బీజేపీతో పొత్తు పెట్టుకున్న జేడీఎస్ మూడు స్థానాల్లో పోటీ చేస్తోంది. మాండ్యా, హసన్, కోలార్ స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులు బరిలో నిలిచారు.

# కాంగ్రెస్, టీఎంసీల సిద్ధాంతం ఒక్కటే : ప్రధాని మోదీ

**హైదరాబాద్: అక్షిత ప్రతినిధి :**

పశ్చిమ బెంగాల్‌లో టిఎంసి, కాంగ్రెస్ ఘర్షణ పడుతున్నట్టు నటిస్తున్నాయని, అయితే ఈ రెండు పార్టీల స్వభావం, సిద్ధాంతం ఒక్కటేనని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మాల్దాలో గురువారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ సం తుష్టీకరణ కోసం ఈ రెండు పార్టీలు ఏం చేసేందుకైనా వెనుకాడవని అన్నారు. దేశ భద్రత కోసం తాము తీసుకున్న నిర్ణయాలను తిరగతోడాలని ఇరు పార్టీలు కోరుకుంటున్నాయని చెప్పారు. ఆర్టికల్ 370 పునరుద్ధరించాలని ఇండియా కూటమి కోరుకుంటోందని, సీఏఏను రద్దు చేస్తామని టీఎంసీ చెబుతోందని ప్రధాని పేర్కొన్నారు. పేదల ఆస్తులను దర్యాప్తు చేస్తామని కాంగ్రెస్ వెల్లడించిందని ఆరోపించారు. వారు విదేశాల నుంచి ఎక్స్‌రే మిషన్‌ను తీసుకొచ్చి దేశంలోని అందరిపై ఎక్స్‌రే చేపడతారని చెప్పారు. మీ నగలు, ఆస్తులన్నింటినీ స్వాధీనం చేసుకుని వాటిలో కొంత భాగం తమ ఓటు బ్యాంకుకు పంచాలని వారు భావిస్తున్నారని హెచ్చరించారు. కాంగ్రెస్ వ్యాఖ్యలపై టీఎంసీ ఒక్క మాట కూడా మాట్లాడకుండా మౌనం దాల్చుతోందని మండి పడ్డారు. మీ భూములను టీఎంసీ బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసదారులకు పంచేస్తే, కాంగ్రెస్ మీ ఆస్తులను తమ ఓటు బ్యాంక్‌కు పంచడం గురించి మాట్లాడుతోం దని దుయ్యబట్టారు. మీ జీవితాంతం, మరణానంతరం కూడా కాంగ్రెస్ లూటీ కొనసాగుతుందని అన్నారు.

# ప్రియుడు, అక్కతో కల్సి యజమాని ఇంటికి కన్నం వేసిన పనిమనిషి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

తాను పనిచేస్తున్న యజమాని ఇంటిలో నే ప్రియుడు, అక్కతో కల్సి చోరికి పాల్పడిన ముగ్గురు నిందితులను సుబేదారి పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. వీరి నుండి సుమారు 38 లక్షల విలువ గల నాలుగు వందల డబ్బై గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు ఒక కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో కత్రి కళ్యాణి తునిగర్ కళ,వయస్సు: 28,వృత్తి: కూలి (పని మనిషి ) బిల్యా నాయక్ తండా, హుజూర్ నగర్ సూర్యాపేట, ప్రస్తుతం నివాసం,రంగశాయిపేట్, వరంగల్ జిల్లా, మూడు చంటి, వయస్సు: 22, ఆటో డ్రైవర్ మూడు తండ, గొల్లపల్లి, ఛంద్రుగొండ, నెక్కొండ. ప్రస్తుతం నివాసం దీనదయాళ్ నగర్, హన్మకొండ జిల్లా. మౌర్య సునీత, వయస్సు 34 ,వృత్తి కూలి (పని మనిషి), నివాసం ఆవుసల తండా, జామతండ, నైనాల, నెల్లికుదురు, మహబూబాబాద్ జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్ట్ కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ. పోలీసులు అరెస్ట్ చేసిన నిందితుల్లో ఒకరైన కత్రి కళ్యాణి తునిగర్ కళ, హనుమకొండ లోని సంతోష్ నగర్ లో నివాసం వుంటున్న డాక్టర్ కీసర ఇంద్రారెడ్డి ఇంటి లో గత కొద్ది కాలంగా పనిమనిషి గా పనిచేస్తున్నది. ఇదే సమయంలో నిందితురాలు తన యజమాని ఇంటిలో పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలను ఉన్నట్లుగా గుర్తించిన నిందితురాలు తన యజమాని ఇంటిలో




బంగారాన్ని చోరీ చేయడం ద్వారా సులభంగా డబ్బు సంపాదించడం తో జల్సా జీవితాన్ని గాడపాలానే ఆశ కలిగిందనీ. దీనితో నిందితురాలు గత ఫిబ్రవరి నెల లో మిగితా నిందితురాలైన తన ప్రియుడు మూడు చంటి, అక్క సునీత తో కల్సి తన యజమాని ఇంటిలోని సుమారు 650 గ్రాముల బంగారు ఆభరణాలను నాలుగు దాఫాలుగా చోరికి చేసింది. చోరీ చేసిన బంగారాన్ని నిందితులు అమ్మి ఒక కారును కొనుగోలు చేశారు. తన ఇంటిలో బంగారు ఆభరణాలు చోరీ అయినట్లుగా ఇంటి యజమాని సుబేదారి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందుబాటులో వున్న ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని నిందితులను గుర్తించిన పోలీసులు. ఈ రోజు




ఉదయం సుబేదారి ఇన్స్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి తన సిబ్బందితో కల్సి ఫారెస్ట్ కార్యాలయము ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానస్పదంగా వస్తున్న కారులో పోలీసులు తనిఖీ చేయగా కారులో నిందితులను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకోని విచారించగా నిందితులు డాక్టర్ ఇంటిలో పాల్పడిన చోరిని అంగీకరించారు. నిందితులను పట్టుకొని చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ డీసీపీ అబ్దుల్ బారి, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, సుబేదారి ఇన్స్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, ఎస్.ఐల.తో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో ఎన్నికల ప్రచారాలపై సమీక్ష

### హాజరైన టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్



**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జి మైనంపల్లి హనుమంతరావు ఇంట్లో శుక్రవారం సమీక్షా సమావేశం జరిగినది. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిలు హాజరయ్యారు. పార్లమెంట్ పరిధిలో రోజు వారీగా చేపట్టాల్సిన ఎన్నికల ప్రచారాలు, అనుసరించాల్సిన వ్యూహాలపై వారు సమీక్ష చేశారు. టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ తో పాటు ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి కూన శ్రీశైలం గౌడ్ , ఆయా నియోజకవర్గాల ఇన్చార్జిలు పరమేశ్వర్ రెడ్డి , బండి రమేష్ వజ్రెష్ యాదవ్ , కొలను హనుమంత్ రెడ్డి , అమరేందర్ రెడ్డి తదితరులు సమీక్షలో పాల్పంచుకున్నారు.

# మైనర్ బాలలను ఎన్నికల ప్రచారంలో ఉపయోగించే పార్టీలపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

### కొడారి వెంకటేష్.బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు





**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో మైనర్ బాలలను ఉపయోగించే రాజకీయ పార్టీలపై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమీషన్ చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈనెల 25 గురువారం సాయంత్రం భువనగిరి జిల్లా కేంద్రంలో, మాజీ ముఖ్యమంత్రి కే.సి. ఆర్ ఎన్నికల ప్రచారం ( రోడ్ షో ) లో మైనర్ బాలలను ఉపయోగించి ప్రచారం చేయడం చట్ట వ్యతిరేకమని, ఇట్టి విషయాన్ని కేంద్ర ఎన్నికల కమిషన్ కు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కు పిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మైనర్ బాలలను ఎన్నికల ప్రచారంలో ఉపయోగించే రాజకీయ పార్టీల గుర్తింపు ను ఎన్నికల కమిషన్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మైనర్ బాలలకు డబ్బుల ఆశచూపి, బహుమతుల ఆశచూపి, బాలలతో ఎన్నికల కరపత్రాలు పంపిణీ చేయించడం, జెండాలు పట్టించి ఊరేగింపు చేయించడం, పలానా గుర్తుకు ఓటు వేయండని ప్రచారం చేయించడం బాలల హక్కుల ఉల్లంఘన కింద భావించి ఆయా పార్టీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాలల హక్కులను కాపాడుటకు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, రాజకీయ నాయకులు, అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆయన కోరారు.

# ఐక్య రైతంగ ఉద్యమాలు అవసరం..జస్టిస్ చంద్ర కుమార్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ నగరంలోని లేబర్ కాలనీ లో ఉన్న అల్పాహారం ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించారు. సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ దేశాన్ని దోచుకుంటున్న వారికి అనుకూలంగా చట్టాలు తయారు కాపాడుతున్నాయని కానీ దేశానికి అన్నం పెట్టే రైతు పండించే పంటలకు చట్టాలు లేవని అంటూ ఇది వివిధ రాజకీయ పార్టీల వైఫల్యమైన అని అన్నారు ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలపై రైతు సంఘాల ఐక్య ఉద్యమాల ద్వారా మాత్రమే సాధ్యపడుతుందని ఆయన అన్నారు . ఇంకా ఈ సదస్సులో కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకట్ నారాయణ యాదగిరి ఆచార్యులు వీరస్వామి లతోపాటు రైతు సంఘాల నాయకులు గడ్డం సదానందం రాచర్ల బాలరాజు వల్లందాస్ కుమార్ తదితరులు మాట్లాడారుఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య సోమ రామ్మూర్తి అయిత నాగేష్ ఊరటి హంసల్ రెడ్డి సిరుల రవీందర్ మోహన్ రావు బుచ్చిరెడ్డి అంబయ్య దామోదర్ రెడ్డి రవీందర్ తదితరులు పాల్గొన్నారు



# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి....

### జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి...





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం నాడు, జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి, పడమటికేశవాపూర్, రామచంద్రపురం, కొన్నె, ఇటుకాలపల్లి పీఏసీఎస్ లు, గంగాపురం ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా పౌరసరఫ రాల అధికారిణి రోజా రాణి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పర్యవేక్షించి, తేమ శాతంపై సంబంధించిన రైతులకు అవగాహన కల్పించారు. కొనుగోలు చేసిన ధాన్యం కాంటా అవ్వగానే ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని, ఓపీఎంఎస్ వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతుల గురించి సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక (బచ్చన్నపేట) పడమటి కేశవాపూర్ చల్లా మిల్లు, లక్ష్మి వేంకటేశ్వర, లక్ష్మి శ్రీనివాస, శ్రీ మిత్ర మిల్లులను సందర్శించి పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యం లారీలను త్వరితగతిన దిగుమతి చేయాలని మిల్లు యజమానులను ఆదేశించారు. అదే విధంగా ఓపీఎంఎస్ లో నమోదు చేయాలని మిల్లర్లకు సూచించారు.ఈ కేంద్రాల పరిశీలనలో సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో హోమ్ గార్డు, డ్రైవర్ శ్రీనివాస్ మృతి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ ఫ్లై ఓవర్ పై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో హోంగార్డ్, డ్రైవర్ శ్రీనివాస్ చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మరణించాడు..జనగామ ఫ్లైఓవర్ పై ద్విచక్ర వాహనం పై వెళ్తూ అదుపుతప్పి పూల కుండీ ని ఢీకొట్టడంతో.. హోంగార్డుకు తీవ్ర గాయాలయ్యాయి. జనగామ పోలీస్ స్టేషన్లో డ్రైవర్ గా పనిచేస్తున్న హోమ్ గార్డ్ వరాల శ్రీనివాసును గుర్తించిన స్థానికులు వెంటనే అతన్ని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ హోంగార్డ్ శ్రీనివాస్ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. మృతుడి స్వస్థలం రఘునాథపల్లి మండలంలోని జాఫర్ గూడెం కాగా జనగామ పోలీస్ స్టేషన్లో డ్రైవర్ గా పనిచేస్తున్నారు... మృతుడికి తల్లి, భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. శ్రీనివాస్ సేవలను గుర్తు చేసుకుంటూ పోలీసు అధికారులు ఆయనకు నివాళులు అర్పించారు.




# సమిష్టిగా పని చేసి గులాబీ జెండా ఎగురవేద్దాం... -మాజీ ఎమ్మెల్యే నరేందర్.



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 32వ డివిజన్ లో కార్పొరేటర్ పల్లం పద్మ రవి నివాసంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నరేందర్ ఆధ్వర్యంలో జరిగిన బూత్ కమిటీల నియామకం సమావేశం కు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ లు హాజరై బూత్ కమిటీలు కార్పొరేటర్ పల్లం పద్మరవి అధ్యక్షతన వేయడం జరిగింది అదేవిధంగా బూత్ కమిటీలకు ఇన్చార్జిలను నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు డివిజన్ అధ్యక్షులు పొగాకు సందీప్, మాజీ కూడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్, పరదేశి రాజేష్, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర జెండా బిడ్డ ఎండి జాహంగిర్ ని గెలిపించండి

**- సిపిఎం నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి**



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా అదేవిధంగా బోయగూడెం గ్రామంలో శుక్రవారం సిపిఎం పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల కోసం ఎర్ర జెండా ని మోస్తూ పనిచేస్తున్నటువంటి కార్మిక కర్షక సమస్యల పరిష్కారం కోసం అనేక ప్రభుత్వ నిర్బంధాలను ఎదిరించి ఒకే జెండా ఒకే పార్టీ అని నిర్ణయించి ప్రజల మధ్య ఉన్నటువంటి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో అదేవిధంగా బోయగూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అమ్విల్ చంద్రమౌళి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కలిసి ఉన్నటువంటి ప్రజల మధ్య చిచ్చు పెడుతూ మతతత్వాన్ని పెంచి పోషిస్తుందని దేశంలో నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తుంది కేవలం ఆదాని అంబానీ లాంటి వారికే దేశ సంపద దోచి పెడుతున్నారు అని విమర్శించారు. దేశంలో వామపక్షాల బలం పెరిగితేనే పార్లమెంటులో పేద ప్రజల వాణి సిపిఎం పార్టీ ఎంపీలు కొట్లాడ గలుగుతారు. అందుకోసమే జహంగీర్ ని గెలిపించాలని వారు కోరారు ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, కర్నే వెంకన్న, నాంపల్లి శంకర్ కే యాదయ్య, కొండమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సుమధుర నిర్మాణం సంస్థ పై జరిమానా



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ వ్యర్థ సామాగ్రి, సిమెంట్ కాంక్రీట్ ను శేరిలింగంపల్లి సర్కిల్ 20 పరిధిలో గల నానక్ రామ్‌గూడ లోని లోధా బస్తీ వద్ద రోడ్డుపై కాంక్రీట్ డంపింగ్ వేసిన కారణంగా సుమధుర నిర్మాణంపై 25వేలు జరిమానా విధించినట్లు జి హెచ్ ఎం సి సూపరిండెంట్ జే. లెనిన్ బాబు తెలిపారు. డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ ఎస్ జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిమానా విధించారు.

# అధిక మెజారిటీ వచ్చే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త,నాయకులు పనిచేయాలి

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం చేసే ప్రచార కార్యక్రమంలో భాగంగా అడవిదేవులపల్లి మండలంలో మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మండల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవిదేవులపల్లి మండలంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే కూడా అధికంగా మెజారిటీ వచ్చే విధంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త,నాయకులు పనిచేయాలని కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు మన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా బంధువు కుందూరు జానారెడ్డి మనం ఇచ్చే బహుమానం కావాలని అన్నారు.అలాగే ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది ఎంత మంది కొత్త నాయకులు వచ్చి పార్టీలో చేరినా గతం నుంచి పార్టీ



కోసం పని చేసిన నాయకులకే ప్రాధాన్యత ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షుడు బాలు నాయక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్కైలాబ్ నాయక్ కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# అన్నదాతల ఆందోళన



రైతును ఏడిపించే రాజ్యం బాగుపడదని మనం నీతికథల రోజుల నుంచి వింటూనే ఉన్నాం. దేశానికి రైతే రాజని, వెన్నెముక అని నినాదప్రాయమైన ఉవాచలు పాలకుల ప్రసంగాల నిండా ప్రవహించటం కూడా చూస్తూనే ఉన్నాం. ఇన్నిన్ని ప్రస్తావనలూ, ప్రాచుర్యాలూ అన్నదాతల గురించి ప్రతినిత్యం పల్లవిస్తూనే ఉన్నా- రైతుల పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతూ ఉంది. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక ఈ దుస్థితి మరింతగా విస్తరించింది. అనేక సాగు కష్టాలతో సతమతం అవుతున్న రైతాంగం మోడీ ఇచ్చిన ఎన్నికల హామీలు అమలు కాక నిత్యం ఆందోళనల దిశగానే సాగాల్సి వచ్చింది. పొలాల్లో, పంటల ఉత్పత్తిలో తలమునకలు కావాల్సిన రైతు- తుండుగుడ్డను తలకు బిగించి, ఢిల్లీ నడివీధిలో పోరాటానికి దిగాల్సి వచ్చింది. ఒకపక్క పంజాబ్, హర్యానా, రాజస్థాన్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల రైతులు తమ న్యాయబద్ధ డిమాండ్ల మీద వివిధ రూపాల్లో ఆందోళనలు సాగిస్తుండగా, తాజాగా తమిళ రైతులు ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.

అన్నదాతలను అనేక విధాలుగా అగచాట్ల పాల్జేస్తున్న మోడీ ప్రభుత్వ మోసకారితనంపై ఇది రైతులు మోగించిన రణభేరి. ఏడేళ్ల క్రితం ఢిల్లీలో చిత్ర విచిత్ర రూపాల్లో నిరసనలు తెలిపిన నేషనల్ సౌత్ ఇండియన్ రివర్స్ ఇంటర్ లింకింగ్ అగ్రికల్చరిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఈనెల 24 నుంచి ఈ ఆందోళన మొదలు పెట్టారు. స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదించిన విధంగా పంటలకు మద్దతు ధర (సి2 ం 50)ను ఇవ్వాలని, సింగిల్ యూనిట్ ప్రాతిపదికన పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని వారి డిమాండ్లు. ఇవన్నీ, పదేళ్ల క్రితం అధికారంలోకి రాక ముందు బిజెపి బలంగా వినిపించిన ఎన్నికల వాగ్దానాలే! కానీ, గద్దెనెక్కాక ఆ హామీలను ఆవలకు విసిరేసి, రైతులకు పంగనామాలు పెట్టే పనికి సమాయత్తమైంది! ఉన్న రాయితీలను తీసేసి, మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి, కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే దుస్సాహసానికి ఒడిగట్టింది. వాటిని వెనక్కి కొట్టటానికి లక్షలాదిమంది రైతులు నెలల తరబడి, ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక పోరాటం చేశారు. తెరిపివ్వని వర్షాలకు, వణికించే చలికి, వడగాడ్పుల ఎండలకు %౫% వీటికి మించి మోడీ ప్రభుత్వపు నిర్బంధ, నిరంకుశ చర్యలకూ ఎక్కడా వెనకడుగు వేయకుండా, చెక్కుచెదరకుండా ధీరోదాత్త సమరం సాగించారు. తప్పని పరిస్థితుల్లో మోడీ క్షమాపణలు చెప్పి, ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ, ఆ తరువాత కూడా వ్యవసాయ రంగాన్ని, రైతులను ఉద్ధరించే చర్య ఒక్కటంటే ఒక్కటీ చేపట్టలేదు. ఏడాదికి మూడు విడతలుగా విదిల్చే రూ.6 వేల సహాయాన్నే గొప్ప ఉపకారంగా మోడీ పరివారం డప్పాలు కొడుతోంది.

ఇలాంటి అరకొర విదిలింపులతో దేశ వ్యవసాయ రంగానికి ఒరిగేది ఏమీ ఉండదు. మూడు, నాలుగు దశాబ్దాలుగా పాలకులు సాగించిన ఉదారవాద ఆర్థిక విధానాలు మన దేశ సేద్యాన్ని కోలుకోలేనంతగా దెబ్బ తీశాయి. 'వ్యవసాయం దండగ' అనే ఒక దౌర్భాగ్యకర స్థితిని, ప్రచారాన్ని పెంచి, పోషించాయి. తదుపరి కార్యక్రమంగా వ్యవసాయ భూములు రైతుల చేతుల నుంచి కార్పొరేట్ల కబంధ హస్తాల్లోకి వెళ్లే కార్యాచరణను రూపొందించాయి. ఈ వికృత వలయంలోంచి భూమి రక్షించబడాలన్నా, రైతు చేనుగట్టు మీద నిశ్చింతగా నిలబడాలన్నా ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులను సంపూర్ణంగా అమలు చేయాలి. రైతాంగానికి, వ్యవసాయ కూలీలకు తగిన అండాదండా ఇచ్చే ప్రణాళికలు రూపొందించి, ఆచరణలో పెట్టాలి. సాగుకు కీడు కలిగించే బిజెపి నయవంచన విధానాల మీద దేశ రైతాంగం తీవ్ర ఆగ్రహంతో ఉంది. గత మార్చిలో మళ్లీ ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళనలు చేపట్టిన రైతుసంఘాలు ఇప్పుడు కాషాయ పార్టీ ఓటమే ధ్యేయంగా పనిచేస్తున్నాయి. జంతర్ మంతర్ వద్ద ఆందోళనల్లో తమిళ రైతులకు నాయకత్వం వహిస్తున్న అయ్యకన్ను 2014 వరకూ బిజెపిలో ఉన్నవాడే! రైతులకు ఇచ్చిన ఏ వాగ్దానాన్నీ మోడీ ప్రభుత్వం నెరవేర్చలేదనే అతడు ఆ పార్టీతో అనుబంధం తెంచుకొని, 2017 నుంచి పోరాటం చేస్తున్నాడు. రైతును క్షోభపెట్టే ఏ ప్రభుత్వమూ అధికారంలో కొనసాగటానికి వీల్లేదు. ఇప్పుడు జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల సమరం మోడీ షాలకు అలాంటి పాఠం చెప్పాల్సిన అవసరం ఉంది.

www.aakshitha.com
People's voice
అక్షిత జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**బిజినెస్..**

## 500 రోజుల్లో 500 ఇవి చార్జర్స్ ఏర్పాటు -ఎంజి మోటార్ వెల్లడి




**న్యూఢిల్లీ :**

బ్రిటిష్ ఆటోమొబైల్ బ్రాండ్ ఎంజి మోటార్స్ భారత్‌లో తన ఎంజి ఛార్జ్ కార్యక్రమం కింద 500 రోజుల్లో 500 ఛార్జర్‌లను విజయవంతంగా ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల (ఇవి) ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసే లక్ష్యంతో 2022 మధ్యలో ఈ ప్రాజెక్టును ప్రారంభించినట్లు పేర్కొంది. సులువైన ఛార్జింగ్ సేవల కోసం 1,000 రోజుల్లో 1,000 ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఎంజి మోటార్ ఇండియా చీఫ్ గ్రోత్ ఆఫీసర్ గౌరవ్ గుప్తా పేర్కొన్నారు.

## వెల్స్పన్ లివింగ్‌కు రూ.146 కోట్ల లాభాలు

**బెంగళూరు :**

దేశీయ టెక్స్‌లైట్ కంపెనీ వెల్స్పన్ లివింగ్ 2024 మార్చితో ముగిసిన త్రైమాసికంలో 16 శాతం వృద్ధితో రూ.146 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.125 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.2,153.90 కోట్లుగా ఉన్న అమ్మకాలు.. గడిచిన క్యూ4లో 19.56 శాతం పెరిగి రూ.2,575 కోట్లకు చేరాయ. 202324లో కంపెనీ నికర లాభాలు 242.55 శాతం పెరిగి రూ.681 కోట్లుగా.. అమ్మకాలు 19.59 శాతం పెరిగి రూ.9,679 కోట్లుగా నమోదయ్యాయి.




## సైయంట్ లాభాల్లో 16% వృద్ధి

**హైదరాబాద్ :**

గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) జనవరి నుంచి మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో సైయంట్ కంపెనీ 15.9 శాతం వృద్ధితో రూ.189 కోట్ల నికర లాభాలు సాధించింది. కంపెనీ రెవెన్యూ 6.3 శాతం పెరిగి రూ.1,861 కోట్లకు చేరింది. మొత్తం రెవెన్యూలో డిజిటల్, ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సెగ్మెంట్ 80 శాతం వాటాను కలిగి ఉంది. 202425లో తమ సంస్థ ఆర్డర్ బుక్ బలంగా ఉందని.. ఇంటిలిజెంట్ ఇంజనీరింగ్, టెక్నాలజీ సొల్యూషన్స్‌పై పెట్టుబడుల దృష్టి కొనసాగుతుందని సైయంట్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిష్ణ బడనపు తెలిపారు. గురువారం బిఎస్‌ఇలో సైయంట్ లిమిటెడ్ షేర్ 1.27




శాతం పెరిగి రూ.1,916 వద్ద ముగిసింది.

## ఇబ్బడిముబ్బడిగా క్రెడిట్ కార్డుల వాడకం

**ఆన్‌లైన్‌లో రూ.1 లక్ష కోట్ల వ్యయం**

**రూ.60వేల కోట్ల చేరువలో ఆఫ్‌లైన్ లావాదేవీలు**

**దేశంలో 10.2 కోట్ల కార్డులు**

**న్యూఢిల్లీ :**

క్రెడిట్ కార్డు వ్యయాలు రికార్డ్ స్థాయిలో పెరిగాయి. 2024 మార్చిలో తొలిసారి ఆన్‌లైన్‌లో క్రెడిట్ కార్డుల ఖర్చులు రూ.1,04,081 కోట్ల మార్క్‌ను అధిగమించాయి. 2024 ఫిబ్రవరిలోని రూ.94,774 కోట్లతో పోలిస్తే 10 శాతం పెరగ్గా.. 2023 మార్చిలో నమోదైన రూ.86,390 కోట్ల వ్యయాలతో పోలిస్తే ఏకంగా 20 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. చిన్న కొనుగోళ్లకూ క్రెడిట్ కార్డులను వినియోగిస్తుండటంతో వీటి పరిమాణం గణనీయంగా పెరిగింది. దీంతో ఆన్‌లైన్‌లోనూ కొనుగోళ్లు రికార్డ్ స్థాయిలకు చేరుతున్నాయి. దేశంలో క్రెడిట్ కార్డుల సంఖ్య 10.2 కోట్లకు చేరింది. గతేడాదితో పోలిస్తే దాదాపు 20 శాతం పెరిగింది.క్రెడిట్ కార్డులతో ఆఫ్‌లైన్‌లో జరిగే పాయింట్ ఆఫ్ సేల్ (పిఒఎస్) లావాదేవీలూ భారీగానే పెరిగాయి. 2023 మార్చిలో రూ.50,920 కోట్లుగా ఉన్న ఆఫ్‌లైన్‌లో క్రెడిట్ కార్డుల వ్యయాలు.. గడిచిన నెలలో19 శాతం పెరిగి రూ.60,378 కోట్లకు చేరాయి. మొత్తంగా క్రెడిట్ కార్డ్ లావాదేవీలు 20 శాతం పెరిగి రూ.1,64,586 కోట్లకు చేరాయి. క్రెడిట్ కార్డుల జారీలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ 20.2 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానంలో ఎస్‌బిఐ 18.5 శాతం, ఐసిఐసిఐ బ్యాంక్ 16.6 శాతం, యాక్సిస్ బ్యాంక్ 14 శాతం, కొటాక్ మహీంద్రా బ్యాంక్ 5.8 శాతం చొప్పున వాటాలు కలిగి ఉన్నాయి. క్రెడిట్ కార్డులు జారీ చేస్తున్న టాప్ 10 బ్యాంకులే మొత్తం 90 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉన్నాయి.




## సింగిల్ చార్జింగ్‌తో 323 కి.మీ ప్రయాణం

**ఆల్ట్రావయోలెట్ కొత్త ఇవి బైక్ ఆవిష్కరణ**



**బెంగళూరు :**

ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఇవి) స్టార్టప్ ఆల్ట్రావయోలెట్ తాజాగా భారత్ మార్కెట్లోకి తన ఆల్ట్రావయోలెట్ ఎఫ్77 మ్యాచ్2 మోటార్ సైకిల్‌ను విడుదల చేసింది. సింగిల్ చార్జింగ్‌తో 323 కిలోమీటర్ల దూరం ప్రయాణించొచ్చని ఆ కంపెనీ తెలిపింది. ఇది ఇంతకుముందు 2022 చివర్లో ఆవిష్కరించిన ఆల్ట్రావయోలెట్ ఎఫ్77 మోటారు సైకిల్ అప్ డేటెడ్ వర్షన్ బైక్ అని పేర్కొంది. స్టాండర్డ్, రెకాన్ వేరియంట్లలో లభించే ఈ బైకు తొమ్మిది రంగుల్లో లభ్యమవుతుందని తెలిపింది. ఎక్స్‌షోరూం వద్ద స్టాండర్డ్ వేరియంట్ బైక్ రూ.2.99 లక్షలు, రెకాన్ వేరియంట్ రూ.3.99 లక్షలుగా నిర్ణయించింది.

## ఒలెక్ట్రాకు రికార్డ్ నికర లాభాలు

**గతేడాది 8,232 ఇవిలకు ఆర్డర్**

హైదరాబాద్ : ప్రముఖ విద్యుత్ వాహనాల తయారీ కంపెనీ ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ (ఒజిఎల్) గడిచిన ఆర్థిక సంవత్సరం (202324)లో 17.1 శాతం వృద్ధితో రికార్డ్ స్థాయిలో రూ.76.83 కోట్ల నికర లాభాలు సాధించినట్లు తెలిపింది. ఇంతక్రితం ఏడాదిలో రూ.76.83 కోట్ల లాభాలు నమోదు చేసింది. 202324లో మొత్తంగా 8,232 విద్యుత్ వాహనాల ఆర్డర్లను దక్కించుకున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం తమ చేతిలో 10వేల పైబడిన ఇవి బస్సుల ఆర్డర్ ఉందని వెల్లడించింది. దేశంలో ఏ కంపెనీ ఇంత పెద్ద ఆర్డర్లను కలిగి లేదని తెలిపింది. ఇప్పటి వరకు 1,746 యూనిట్లను డెలివరీ చేసినట్లు వెల్లడించింది.గడిచిన ఆర్థిక సంవత్సరంలో కంపెనీ రెవెన్యూ 5.8 శాతం పెరిగి రూ.1154.14 కోట్లకు చేరింది. '2023-24లో రెవెన్యూ, లాభాల పరంగా బలమైన వృద్ధిని సాధించాము. మా తయారీ సామర్థ్యం పెంచుకోవడంపై దృష్టి కొనసాగుతుంది. అదే విధంగా బలమైన ఆర్డర్ బుక్‌ను కలిగి ఉన్నాము. మా నూతన సీతారాంపూర్ యూనిట్‌లో ఫిబ్రవరి 24న పాక్షిక ఉత్పత్తి ప్రారంభమైంది. తొలి బ్యాచ్ బస్సులను డెలివరీ చేశాము." అని ఒజిఎల్ సిఎండి కెవి ప్రదీప్ తెలిపారు.

# అసెంబ్లీ మెజారిటీ కంటే అధిక మెజారిటీ రఘువీర్ రెడ్డికి తీసుకురావాలి..ఎమ్మెల్యే బిఎల్ఆర్





మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

అడవిదేవులపల్లి మండలంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే అధిక మెజారిటీ నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికు వచ్చే విధంగా ప్రతిఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, నాయకులు పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. శుక్రవారం రఘువీర్రెడ్డి గెలుపుకోసం ప్రచార కార్యక్రమంలో భాగంగా అడవిదేవులపల్లి మండలంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రఘువీర్రెడ్డి గెలుపు మన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా బంధువు కుందూరు జానారెడ్డికు మనం ఇచ్చే బహుమానం కావాలని అన్నారు. ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఎంత మంది కొత్త నాయకులు పార్టీలో చేరినా గతం నుండి పార్టీ కోసం పనిచేసిన నాయకులకే ప్రాధాన్యత ఉంటుందన్నారు. సమావేశంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, బాలునాయక్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేత సుధాకర్ రెడ్డికి పితృవియోగం

పరామర్శించిన యువనేత నల్లమోతు సిద్దార్థ



వేములపల్లి, అక్షిత ప్రతినిధి:



మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మజ్జిగపు సుధాకర్ రెడ్డి తండ్రి మజ్జిగపు పెదలింగారెడ్డి గత కొద్దిరోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న బిఆర్ఎస్ నియోజకవర్గ యువనేత నల్లమోతు సిద్దార్థ, మండల పార్టీ అద్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్టా మల్లేష్ గౌడ్ తో కలిసి శెట్టిపాలెం గ్రామానికి చేరుకొని పెద లింగారెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సుధాకర్ రెడ్డి పరామర్శించి మనోధైర్యం కల్పించారు.

# జడ్చర్లలో కెసిఆర్‌కు మహిళల హారతి

జడ్చర్ల,

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు జడ్చర్లలో ఘన స్వాగతం లభించింది. కేసీఆర్ జడ్చర్లకు చేరుకోగానే స్థానిక మహిళలు హారతిపట్టి స్వాగతించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం ఈ నెల 24 నుంచి కేసీఆర్ 17 రోజుల బస్సుయాత్రకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఇవాళ ఆయన మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటిస్తున్నారు. కొద్దిసేపటి క్రితమే జిల్లాలోని జడ్చర్లకు చేరుకున్న ఆయన.. అప్పనపల్లి, ఏనుగొండ మీదుగా గడియారం కూడలికి చేరుకుంటారు. గడియారం కూడలిలో కార్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తారు. కేసీఆర్ 17రోజులపాటు రాష్ట్రంలో పర్యటించి 12 లోకసభ నియోజకవర్గాల పరిధిలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల పరిధిలోని రైతులు, వివిధ వర్గాల ప్రజలతో మమేకం కానున్నారు.



# పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలి

- 1201 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కొరకు ఏర్పాట్లు
- పోలింగ్ కేంద్రాలు ఉన్న అన్ని పాఠశాలలను పంచాయతీ సెక్రెటరీలు పర్యవేక్షించాలి
- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ యస్ వెంకట్రావు.



సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :

పోలీస్ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు పూర్తి చేసి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు. శుక్రవారం వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స వో జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే , జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ ప్రియాంక, బిఎస్ లతాతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా చలువ పందిళ్లు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. వికలాంగులు వయోవృద్ధుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు, వీల్ చైర్స్ అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాలు ఉన్న పాఠశాలల యొక్క బాధ్యతను పంచాయతీ సెక్రటరీలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతిరోజు పోలింగ్ కేంద్రాలను శుభ్రపరచాలని పేర్కొన్నారు. 1201 పోలింగ్ కేంద్రాలలో వంద శాతం వెబ్ కాస్టింగ్ చేయనున్నట్లు తెలిపారు. ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలని ఏ చిన్న తప్పైనా సెంట్రల్ ఇష్యూ అవుతుందని కావున జాగ్రత్తగా ఎన్నికల ఏర్పట్లు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ జరిగే రోజున పోలింగ్ తీరును కేంద్రాలను సీఈవో కూడా పరిశీలిస్తారని తెలిపారు. జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే మాట్లాడుతూ క్రిటికల్ పోలింగ్ స్టేషన్లో లోన బయట కూడా సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు ని ఎంచుకునే విధంగా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఏ అధికారికి మొబైల్ అనుమతి లేదని తెలిపారు. ఈ వేబెక్స్ వీడియో కాన్ఫరెన్స్లో ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు పంచాయతీ సెక్రటరీలు, పోలీసు అధికారులు, బిఎస్ఎన్ఎల్ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మండుటెండలు

వచ్చే ఐదురోజులు వడగాలులు

గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలుగా నమోదు

పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ను జారీ

వాతావరణశాఖ అధికారుల హెచ్చరిక

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :


తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. ఈవచ్చే అయిదు రోజులు తెలంగాణలో వడ గాల్పులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్‌లో వాతావరణం కేంద్రం పేర్కొంది. తెలంగాణలోఎండల తీవ్రత పెరగడంతో పాటు, రాగల ఐదురోజుల పాటు వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వచ్చే ఐదు రోజులు రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలుగా నమోదయ్యే ఛాన్స్ ఉందని వెల్లడించింది.ఈ క్రమంలో ప్రజలను అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అదే సమయంలో అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావొద్దని హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం ఏర్పడుతుండడంతో ఉష్ణోగ్రతుల పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో ఆదివారం నుంచి సోమవారం వరకు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. శుక్రవారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, వనపర్తి జోగులాంబ జిల్లాల్లో.. శనివారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వడగాలులు వీస్తాయంటూ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. 28న నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాలకు వడగాలులు వీస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ అవగా.. పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఆదివారం కుమ్రంభీం, ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. 29న నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాలు, 30న కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు వడగాలలు వీస్తాయని చెప్పింది. సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పింది. భూపాలపల్లి, ములుగు, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అవకాశాలు కురిసే ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.

# స్ట్రెచర్ మీద వచ్చి ఓటేసిన వృద్ధురాలు

బెంగుళూరులో స్ఫూర్తిని చాటిన మహిళ

బెంగళూరు, అక్షిత ప్రతినిధి :

పోలింగ్ రోజున వివిధ కారణాలు చూపుతూ ఎంతోమంది పౌరులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి బద్ధకిస్తుంటారు. ఓటు వేసేందుకు అన్ని వనరులు ఉన్నా.. యువతీ, యువకులు కూడా ఆసక్తి చూపకపోవడంతో పలు నగరాల్లో తక్కువ ఓటింగ్ నమోదవుతోంది. కానీ, ఓ 78 ఏళ్ల వృద్ధురాలు మాత్రం ఇందుకు భిన్నం. న్యూమోనియాతో బాధపడుతూ, ఆక్సిజన్ సపోర్ట్ తీసుకుంటున్న ఆమె.. ఎలాగైనా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని భావించారు. దీంతో వైద్యుల సహకారంతో అంబులెన్సులో వెళ్లి ఓటు వేసిన ఘటన బెంగళూరులో చోటుచేసుకుంది. బెంగళూరు జయానగర్‌కు చెందిన కళావతి.. ఇటీవల తీవ్ర దగ్గు, శ్వాస ఆడకపోవడం, ఆయాసం వంటి సమస్యలతో బాధ పడ్డారు. దీంతో వెంటనే స్థానిక మణిపాల్ ఆసుపత్రికి వెళ్లారు. వైద్య పరీక్షల అనంతరం న్యూమోనియాగా నిర్ధరించారు. దాంతో ఆక్సిజన్ థెరపీతోపాటు యాంటీబయోటిక్స్, ఇతర వైద్య సేవలు కొనసాగించారు. తర్వాత ఆమె ఆరోగ్యం కాస్త మెరుగుపడింది. ఇలా తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ఆ వృద్ధురాలు.. తాజాగా లోక్‌సభ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇదే విషయాన్ని వైద్యులతో చెప్పారు. ఆమె ఉత్సాహాన్ని గమనించిన వైద్య సిబ్బంది.. ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జయానగర్‌లోని పోలింగ్ కేంద్రానికి అంబులెన్సులో తరలించారు. వైద్య సిబ్బంది సహాయంతో స్ట్రెచర్‌పైనే లోనికి వెళ్లి.. తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం తన వేలుకు సిరాను చూపుతూ ఆనందాన్ని వ్యక్తంచేశారు. అనారోగ్యంతో ఉన్నప్పటికీ ఆమె తీసుకున్న చొరవ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తుందని వైద్యులు పేర్కొన్నారు.



# ఓటేసిన పలువురు ప్రముఖులు

క్రికెటర్లు, నటులు, రాజకీయ నేతల ఓటు

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలరెండో దశ పోలింగ్ పూర్తయ్యింది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా..పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. గతేడాది తీవ్రస్థాయి ఘర్షణలతో ఉక్కిరిబిక్కిరి అయిన మణిపుర్‌లోని పలు పోలింగ్ బూత్‌ల వద్ద భారీగా బలగాలను మోహరించారు. కేరళలోని అలప్పుళ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న కేసీ వేణుగోపాల్ ఓటేశారు. మాజీ క్రికెటర్లు రాహుల్ ద్రవిడ్, అనిల్ కుంబ్లే బెంగళూరులో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ బెంగళూరులోని పోలింగ్ బూత్ వద్ద క్యూలో నిల్చొని ఓటు వేశారు. ప్రజలంతా ఎన్నికల ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. తిరువనంత పురం కాంగ్రెస్ అభ్యర్థి శశిథరూర్ లైన్‌లో నిల్చొని ఓటేశారు. మీరు నమ్మిన వ్యక్తిని ఎంచుకోవడం ముఖ్యమని, అందుకోసం ప్రతి ఒక్కరు పోలింగ్‌లో పాల్గొనాలని ఓటేసిన అనంతరం ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ అన్నారు. భాజపా బెంగళూరు సౌత్ అభ్యర్థి తేజస్వీ సూర్య, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, ఆయన సతీమణి సుధా మూర్తి, కేంద్రమంత్రి, బెంగళూరు నార్త్ అభ్యర్థి శోభా కరంద్లాజె, విదేశాంగ శాఖ మాజీ కార్యదర్శి హర్ష వర్ధన్ శింగ్లా, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ కుటుంబం, పశ్చిమ్ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్, కేంద్రమంత్రి, జోధ్‌పుర్ అభ్యర్థి గజేంద్ర సింగ్ షెకావత్, భాజపా తిస్సూర్, పథనంథిట్ట అభ్యర్థులు సురేశ్ గోపి, అనిల్ ఆంటోనీ ఓటు వేశారు. 'చిరుత' బ్యూటీ నేహా శర్మ బిహార్‌లో, మలయాళీ నటుడు టొవినో థామస్ కేరళలో ఓటు హక్కు వినియోగించు కున్నారు.

# నాకు ప్రాణహాని ఉంది

సిపికి ఫిర్యాదు చేసిన లక్ష్మీనారాయణ

విశాఖపట్టణం, అక్షిత ప్రతినిధి :

సీబీఐ మాజీ అధికారి, జైభారత్ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ తనకు ప్రాణహాని ఉందంటూ పోలీసులకు ఫిర్యాదు చేయడం సంచలనంగా మారుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో తనకు ప్రాణహాని ఉందని విశాఖ సీపీకి శుక్రవారం ఫిర్యాదు చేశారు. తనను చంపేందుకు గాలి జనార్ధన్‌రెడ్డి అనుచరులు ప్లాన్ చేశారని ఆరోపించారు. ఇది ఇలా ఉండగా జేడీ లక్ష్మీనారాయణ విశాఖ నార్త్ నుంచి జైభారత్ పార్టీ తరుఫున అసెంబ్లీకి పోటీ చేస్తున్నారు. సీబీఐ జాయింట్ డైరెక్టర్‌గా పనిచేసిన కాలంలో ఓబుళాపురం మైనింగ్ కంపెనీ కేసులో గాలి జనార్ధన్‌రెడ్డిని, అక్రమ ఆస్తుల కేసులో జగన్‌ను, ఇతర కేసులో ఐఏఎస్ అధికారులను సైతం జైలుకు పంపిన అధికారుల్లో లక్ష్మీనారాయణ ఒకరు.

# రెండు బైకులు ఢీకొని ముగ్గురు దుర్మరణం

కుమ్రంభీం ఆసిఫాబాద్,

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రెండు బైకులు ఢీకకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందారు. ఈ విషాదకర సంఘటన బెజ్జూరు మండలం పోతేపల్లి వద్ద చోటు చేసుకుంది. గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతులు మహేష్, వెంగల్‌రావు, నర్సింహగా గుర్తించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఒకేసారి ముగ్గురు వ్యక్తులు మరణించడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. కాగా, వేగంగా బైకులు నడపడం వల్లే ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తున్నది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# నేగాళ్లతో దోస్తానా.. పార్టీల్లో చిందులు

మంగళహాట్ డిఐపై కమిషనర్ వేటు

హైదరాబాద్, నేరగాళ్లతో దోస్తీ చేసి, వారికి అండగా నిలవడమే కాకుండా, బర్త్‌డే పార్టీలో వారితో కలిసి చిందులేసిన మంగళ్‌హట్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డిపై వేటు పడింది. నేరస్థులతో కలిసి బర్త్‌డే పార్టీలో పాల్గొన్న వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సస్పెండ్ చేశారు. గత ఏడాది కాలంగా మంగళ్‌హట్ పోలీస్‌స్టేషన్‌లో డీఐగా పనిచేస్తున్న మహేందర్ రెడ్డిపై పలు అవినీతి ఆరోపణలు ఉన్నాయి. అతడు గ్యాంబ్లింగ్ హౌస్ నిర్వాహకులతో చెట్టాపట్టాలు, గంజాయి విక్రేతలు, సట్టా నిర్వాహకులు, రౌడీషీటర్లు, బెల్ట్ షాపుల నిర్వాహకులతో దోస్తీ పెట్టుకున్నాడు. మహేందర్‌రెడ్డి గంజాయి విక్రేతలతో స్నేహంగా ఉంటూ వారికి రక్షణగా ఉన్నాడన్న ఆరోపణలు కూడా వచ్చాయి. వీటికి బలం చేకూరేలా సదరు డీఐ మహేందర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు, పేకాట స్థావరంలో జరుపున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఉన్నతాధికారులు అంతర్గత విచారణ జరిపిన అనంతరం డీఐ మహేందర్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారు.

# కేంద్రమంత్రి పీయూష్ గోయల్ అబద్ధాలు

### కేంద్రమంత్రిగా ఏదిపడితే అది మాట్లాడితే ఎలా

### విద్ఆయశాఖపై వస్తున్న ఆరోపణలు నిరూపించాలి

### రాష్ట్రమంత్రి బొత్స సత్యనారాయణ డిమాండ్

**విశాఖపట్నం, అక్షిత ప్రతినిధి :**



మంత్రి పదవుల్లో ఉన్నవాళ్లు చాలా జాగ్రత్తగా మాట్లాడాలని, మాట్లాడే ప్రతీ మాటకు నిబద్ధత ఉండాలని ఏపీ విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఏపీ పరిస్థితులపై కేంద్ర మంత్రి పియూష్ గోయాల్ చేసిన వ్యాఖ్యలను శుక్రవారం మీడియా ముఖంగా మంత్రి బొత్స ఖండించారు. కేంద్ర మంత్రి వ్యాఖ్యలు సరికాదని, పియూష్ గోయల్ ఏది పడితే అది మాట్లాడుతున్నారని మండిపడ్డారు. విద్యాశాఖపై వస్తున్న కథనాలు నిరూపించాలి. నిజం లేదు గనుకే తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారు అని బొత్స కౌంటర్ ఇచ్చారు. కొన్ని పత్రికలు దురుద్దేశంతో తప్పుడు కథనాలు రాసి ప్రజలను నమ్మించాలని చూస్తున్నాయి. ఏనుగు వెళుతుంటే కుక్కలు మొరుగుతాయి. రాష్ట్రంలో ఏ ఒక్క అధ్యాపకుడు అయినా విద్యాశాఖ మంత్రిగా ఉన్న నాపై వేలు ఎత్తి చూపించగలరా?. అసలు విద్యాశాఖలో అవినీతి జరిగిందని చెప్పగలరా అని నిలదీశారు. పియుష్ గోయల్ గురివింద గింజలా మాట్లాడుతున్నారు. 2014లో ఏపీలో ఓ దద్దమ్మ ముఖ్యమంత్రిగా ఉన్నారు. అప్పుడు కూటమిలో వీరంతా ఉన్నారు. అప్పుడు రైల్వే మంత్రిగా ఉండి పియుష్ గోయల్ ఎందుకు రైల్వే జోన్ ఇవ్వలేదు?. రైల్వే జోన్ కోసం 52 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. అడ్డంకులు అన్నీ తొలగించి రైల్వే జోన్ కోసం భూములు అప్పగించాం అని మంత్రి బొత్స గుర్తుచేశారు. 2014–19 మధ్య కేంద్రంలో ఉంది సింగిల్ ఇంజిన్ ప్రభుత్వమా?.. మధ్యలో ఒక ఇంజిన్ పని చేసిందా? మరో ఇంజిన్ రిపేర్ అయ్యిందా? అని మంత్రి బొత్స ఎద్దేశా చేశారు. స్వాతంత్రం వచ్చిన తరువాత ఎలక్టోరల్ బాండ్స్ లో అతి పెద్ద అవినీతి జరిగింది బీజేపీ హయాంలోనే. రాష్ట్ర ప్రయోజనాల కోసమే వైఎస్సార్‌సీపీ పని చేస్తుంది. మేలు జరిగే ప్రతీ అంశానికి మద్దతు ఇస్తాం. ఏది చేసినా రాష్ట్ర ప్రయోజనాలే మాకు ముఖ్యం. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికగా జరిగే కేటాయింపు. దళితుల రిజర్వేషన్లు తగ్గించాలని చూస్తే బీజేపీ మట్టి కొట్టుకుపోతుందన్నారు. కేంద్రంలో మాపై ఆధారపడే పార్టీ రావాలని కోరుకుంటున్నాం. అలా వస్తే రాష్ట్రానికి రావాల్సిన ఇంకా కొన్ని ప్రయోజనాలు కోసం మాట్లాడవచ్చు. అది మా స్వార్థం. ప్రస్తుతం మనం అడిగితే పనులు అయ్యే పరిస్థితి కేంద్రంలో లేదు. కేంద్రం అన్నీ రాజకీయ కోణంలో ఆలోచిస్తుంది. అందుకే మనపై ఆధారపడే ప్రభుత్వం రావాలన్నారు. షర్మిల మొన్నటి దాకా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చెల్లి. కానీ, నిన్నటి నుంచి ప్రత్యర్థి పార్టీ వ్యక్తి. వారి పార్టీ విధానాలు వారివి. అది వాళ్ల ఇష్టం.చావుకి పుట్టుకకి సంబంధాలు ఉంటాయి. కానీ మిగతా వాటికి ఎందుకు ఉంటాయి?. మేమంతా సిద్ధం సభలో సీఎం జగన్ నన్ను తండ్రితో పోల్చినప్పుడు వైఎస్సార్ గుర్తొచ్చారు. సీఎం జగన్ నా పేరు పిలవగానే.. జనం కూడా బాగా స్పందించారు. అందుకే భావోద్వేగానికి గురయ్యానని అన్నారు.

# వైసిపికి భారీ ఝులక్

### వైకాపాకు డొక్కా రాజీనామా

### అవనిగడ్డలో మరో నేత టిడిపిలో చేరిక

**గుంటూరు, అక్షిత ప్రతినిధి :**

ఎన్నికల వేళ వైకాపాకు మరో షాక్ తగిలింది. దళిత వర్గానికి చెందిన సీనియర్ నేత, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. వైకాపా క్రియాశీలక సభ్యత్వంతో పాటు గుంటూరు జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. దీనికి సంబంధించిన లేఖను సీఎం జగన్‌కు పంపారు. డొక్కా మాణిక్య వరప్రసాద్ తాడికొండ టికెట్‌ను ఆశించారు. అక్కడ మాజీ మంత్రి మేకతోటి సుచరితకు వైకాపా అవకాశం కల్పించింది. దీంతో గతకొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న డొక్కా.. నేడు రాజీనామా చేశారు. గుంటూరు జిల్లాకు చెందిన కీలక నేతగా వైసీపీలో ప్రముఖంగా ఆయన ఉన్నారు. వైఎస్ హయాంలో మంత్రిగా పని చేశారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా లేఖను తాడేపల్లి పెద్దలకు పంపించారు డొక్కా. వైసీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా డొక్కా మాణిక్య వరప్రసాద్ ఉన్నారు. అయితే, గత కొంత కాలంగా వైసీపీ అధిష్టానంపై తీవ్ర అసంతృప్తితో ఉన్న డొక్కా.. ఎన్నికలవేళ తప్పుకున్నారు. డొక్కా రాజీనామాతో వైసీపీలో తీవ్ర అలజడి నెలకొంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో డొక్క మాణిక్య వరప్రసాద్ కీలక నేతగా ఎదిగారు. 2004 నుంచి 2014 వరకు ఎమ్మెల్యేగా ఉన్న ఆయన.. మంత్రిగా కూడా పని చేశారు. ఆంధప్రదేశ్ విభజన అనంతరం డొక్కా టీడీపీలో చేరారు. ఎన్నికల్లో పోటీ చేయలేదు. 2020లో ఆయన వైసీపీలో చేరారు. వైసీపీ అధిష్టానం ఆయనకు ఎమ్మెల్యే పదవి ఇచ్చింది. అయితే, గత కొంత కాలంగా పార్టీ అధిష్టానం తీరుపై అసంతృప్తితో ఉన్న డొక్కా.. ఇప్పుడు పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. డొక్కా మాణిక్యవర ప్రసాద్ త్వరలోనే టీడీపీలో చేరే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.ఇదిలావుంటే ఏపీలో ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఆయా పార్టీలు ప్రచారాల జోరును పెంచాయి. మరోసారి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో అధికార పార్టీ అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. అయితే ఓ వైపు ఎన్నికల ప్రచారం జరుగుతుండగా.. మరోవైపు పార్టీ నుంచి బయటకు వెళ్లే వారి సంఖ్య కూడా పెరుగుతూనే ఉంది. ఇప్పటికే కీలక నేతలు పార్టీకి రాజీనామా చేశారు. మరికొందరు కూడా వారి బాటలోనే నడుస్తున్నారు. కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలో వైసీపీకి మరో షాక్ తగిలింది. మాజీ జడ్పీటీసీ కన్నా నాగరాజు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీ ప్రభుత్వంలో మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్‌గా కన్నా నాగరాజు భార్య జ్యోతి పనిచేస్తున్నారు. అయితే మచిలీపట్నంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు సమక్షంలో కన్నా నాగరాజు టీడీపీ కండువా కప్పుకున్నారు. అలాగే కొద్ది రోజుల క్రితమే దివంగత గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ సైకం అర్జునరావు కుటుంబం తెలుగుదేశంలో పార్టీలో చేరిన విషయం తెలిసిందే. కన్నా, సైకం కుటుంబాలు రెండూ తమ వర్గీయులతో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడంతో వైసీపీ నేతలు నైరాశ్యంలో ఉండిపోయారు.

### సోమిరెడ్డివి నీతిమాలిన మాటలు

### బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారు

### మండిపడ్డ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

నెల్లూరు, టిడిపి నేత సోమిరెడ్డి నీతిమాలిన మాట్లాడుతున్నారని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు. ఎక్కడ మద్యం దొరికినా సోమిరెడ్డి తనపై బురద చల్లుతున్నాడని ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, సోమిరెడ్డి ఓటమి ఖాయమైందని.. అందుకే మాపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.సోమిరెడ్డి సిగ్గు లేకుండా అబద్ధాలు చెబుతున్నారు. గత ఎన్నికల్లో ఎలక్షన్ కమిషనర్ చేర్చిన ఎఫ్ఐఆర్‌లో మా పేరు ఉందని నిరూపించగలరా..?. గవర్నర్ పాలనలో కేసులు బుక్ అయ్యిందా.. లేక టీడీపీ వచ్చిన తర్వాత కేసు బుక్ అయ్యిందా..? చెప్పే దమ్ము నీకు ఉందా?. మద్యం దొరికిన రైస్‌మిల్ ఓనర్‌కి, నాకు సంబంధం ఉందని నిరూపిస్తావా..? అంటూ మంత్రి కాకాణి సవాల్ విసిరారు. ఓటమిని ముందుగానే అంగీకరించిన సోమిరెడ్డి నోటికొచ్చినట్లు అబద్ధాలు చెబుతున్నాడు. పొదలకూరులో జరిగిన చంద్రబాబు సభకు 5 వేల మంది వచ్చారని నిరూపిస్తే నా నామినేషన్ విత్ డ్రా చేసుకుంటా.. సోమిరెడ్డి బతుకు అంతా అవినీతిమయం.. ఓటర్లకి డబ్బులు పంచుతున్న సోమిరెడ్డిని డీస్ క్వాలి÷ చెయ్యమని సీఈసీకి ఫిర్యాదు చేశాను. సోమిరెడ్డి సంస్కారంగా బతకడం నేర్చుకోవాలి..ఎక్కడో మద్యం దొరికితే దాన్ని కూడా నాకు ఆపాదిస్తారా..?. మా ఎలక్షన్ కూడా సోమిరెడ్డే చేస్తున్నాడు.. నేను ఏం మాట్లాడాలో కూడా ఆయనే చెబుతున్నాడని అంటూ మంత్రి కాకాణి ఎద్దేవా చేశారు.

# మౌలిక సమస్యలను పరిష్కరిస్తా

### అభివృద్ధికి అడుగులు పడేలా చేస్తా

### ఐదేళ్ల పాలనలో చేసింది శూన్యం

### విజయవాడ బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి

**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**





విజయవాడ గరంలోని ఇరుకు రోడ్లు, డ్రైనేజీ, సమస్యలు పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పన బాధ్యతను తీసుకుని చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా హామీ ఇచ్చారు.డ్రైనేజీ, కరెంటు సిస్టం లు ఇక్కడ అధ్వాన్నంగా ఉన్నాయి. పేదలు మరింత పేదలుగానే మారిపోతున్నారు. సంపదను సృష్టించి, ఆదాయం పెంచే మార్గాలు వీరికి పాలకులు చూపలేదు. ప్రభుత్వాలు సంక్షేమంతో పాటు అభివృద్ధి, ఉపాధి అవకాశాలు చూపాలి. ఈ ఐదేళ్లల్లో ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదు. సంక్షేమం పేరుతో ఆదాయ మార్గాలను కూడా దెబ్బ తీసిందన్నారు. వన్ టౌన్ 55వ డివిజన్‌లో కూటమి పార్టీల బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుజనాను కలిసి మహిళలు తమ సమస్యలను ఏకరుపెట్టారు. ముస్లింకు రిజర్వేషన్ విషయంలో జరుగుతున్న ప్రచారంపై కూడా క్లారిటీ ఇచ్చారు. ముస్లింలు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కొన్ని పార్టీలు ఓటమి భయంతో ముస్లింలను బీజేపీకి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్నారన్న సుజనా చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. 55వ డివిజన్ కంసాలి పేట ప్రాంతాల్లో నేడు పర్యటించాను. ప్రజలందరూ నాకు బ్రహ్మ రథం పడుతున్నారు. ఇక్కడ ఎక్కువ మంది పేదలుగానే మిగిలిపోయారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సర్వ నాశనం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఓడించి ఇంటికి పంపాలి. ఇప్పటికే ఇరవై యేళ్లు రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లారు. ఎన్డీఏ కూటమి వల్లే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. వైసీపీ ప్రభుత్వం వల్ల అవకాశాలు కోసం పొట్ట చేత పట్టుకుని వలసలు వెళ్లిపోయారని తెలిపారు.ముస్లింలు కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. వారికి మోడీ హయాంలో భద్రత పెరిగిందన్నారు. పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శం గా నిలపెడతామన్నారు. ఈ నియోజక వర్గంలో పేదలు ఎక్కువమంది ఉన్నారని.. వారి ఆర్థిక ప్రయోజనాలు పెంచి, జీవన ప్రమాణాలు పెంచుతామని తెలిపారు. ఈ నియోజకవర్గంలో ముస్లింలకు అండగా ఉండే బాధ్యత తనదని స్పష్టం చేశారు. గత పాలకుల్లా తాను మాటలు చెప్పే వ్యక్తిని కానన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఎంత చేస్తామో ముందు ముందు చూస్తారన్నారు. కమలం, సైకిల్ గుర్తులకే ఓటు వేయాలని... ఫలితాలు చూడాలన్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిలో పని చేసిన తన అనుభవం ఈ నియోజకవర్గ ప్రజల కోసం ఉపయోగిస్తానన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని కూడా ఈ నియోజకవర్గానికి తీసుకు వస్తానన్నారు. త్వరలోనే ఆయన వస్తారని... ఈ నియోజకవర్గానికి మహర్దశ పడుతుందని చెప్పుకొచ్చారు. కులాలు, మతాలు కాదు మానవత్వంతో పని చేయడమే తనకు తెలుసన్నారు. ప్రత్యర్థి పార్టీల తనపై నిందలు వేయడం సహజమన్నారు. చంద్రబాబును బ్లాక్ మెయిల్ చేసిన వ్యక్తి ప్రజలకు ఏం చేశారో చెప్పాలన్నారు. దిగజారి మాట్లాడే వ్యక్తుల గురించి స్పందించనని సుజనా చౌదరి పేర్కొన్నారు.

# ఎండల తీవ్రతతో అప్రమత్తం కావాలి

### ఇళ్లవద్దనే పెన్షన్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలి

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్

**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

వచ్చేనెల మే 1వ తేదీన ఇళ్ల వద్దనే సామాజిక పెన్షన్ల పంపిణీకి చర్యలు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎక్కువై వడగాల్పులు వీస్తున్నాయని అందుచేత ఇళ్ల వద్దనే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఏప్రిల్ నెలలో సచివాలయాల వద్ద పెన్షన్ పంపిణీ వల్ల వృద్ధులు నానా ఇబ్బందులు ఎదుర్కొని, మరణాలు సంభవించటం విచారకరమన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో విధుల్లో ఉన్న సచివాలయ, రెవిన్యూ సిబ్బందిలతో మే 1న ఇళ్ల వద్దే పెన్షన్లు పంపిణీ చేయించాలన్నారు. సిబ్బంది, నగదు కొరత అనే సాకులు చెప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటినుంచే తగు చర్యలు చేపట్టాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. కాగా ఎన్డీఏతోనే వైసీపీ కాపురమంటూ మనసులో మర్మాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బయటపెట్టారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. 1200 రోజులుగా విశాఖ ఉక్కు ఉద్యమం జరుగుతున్నా పట్టించుకోని జగన్‌కు ఇవాళ ఉక్కు కార్మికుల ఓట్లు గుర్తొచ్చాయా? అని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు నష్టాల్లో ఉందన్న విషయం తెలియదనటం సీఎం పదవికే అవమానమన్నారు. జగన్, చంద్రబాబు. బీజేపీ తానులో ముక్కలేనని.. వైసీపీ, టీడీపీ లలో ఎవరిని గెలిపించినా బీజేపీ కుంపటి ప్రజల నెత్తిన పెట్టడం ఖాయమని రామకృష్ణ వ్యాఖ్యానించారు..విశాఖ స్టీల్‌ప్లాంటు కార్మిక సంఘాల నాయకులకు సీఎం జగన్ పెద్ద ఝలక్ ఇచ్చారు. స్టీల్‌ప్లాంట్ సమస్యలు పరిష్కరించాలని నేతలు కోరగా, ఆయన విచిత్రమైన సమాధానం ఇచ్చారు. 'ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 230–240 కంటే ఎక్కువ సీట్లు రాకూడదని ప్రార్థన చేయండి. అప్పుడు వైసీపీ మద్దతుతో బీజేపీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేస్తుంది. మీ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది' అని జగన్ సెలవిచ్చారు. తద్వారా కేంద్రంలో ఎన్డీయేకే తన మద్దతు ఉంటుందనే విషయాన్ని సూటిగా చెప్పేశారు. గత ఎన్నికల సమయంలో 25 ఎంపీ సీట్లు తనకు ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదాను సాధిస్తానని చెప్పిన జగన్, ఆ తర్వాత మాత్రం.. 'దేవుడి దయ మనకు లేదు. కేంద్రంలో బీజేపీకి మన అవసరం లేకుండా పోయింది' అని చేతులెత్తేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కూడా అదే పాట పాడటం గమనార్హం. తమ సమస్యలు పరిష్కరించాలని వచ్చిన 'ఉక్కు' కార్మికులతో.. 'స్టీల్ ఎ÷–లాంటు నష్టాల్లో ఉందా?' అని చిత్రంగా ప్రశ్నించారు. వాస్తవానికి గత రెండ్రోజులుగా విశాఖ పర్యటనలో ఉన్న ఆయన, స్టీల్‌ఎ÷–లాంటు సమస్యపై గానీ, అదానీ గంగవరం పోర్టులో కార్మికుల సమ్మెపై గానీ ఎక్కడా మాట్లాడలేదు. ఎన్నికల సమయం కావడం, స్టీల్‌ఎ÷–లాంటు ఉద్యోగులు, కార్మికులు ఓట్లు కలిపి 50 వేలకుపైగా ఉండడం, ఇప్పుడు వారి సహకారం అవసరం కావడంతో వైసీపీ నాయకులు.....సీఎంతో భేటీకి ఉక్కు సంఘాల నాయకులకు అపాయింట్‌మెంట్ ఇప్పించారు. అన్ని కార్మిక సంఘాలకు చెందిన 20 మంది నాయకులు మంగళవారం ఉదయం ఎండాడలో బస వద్ద జగన్‌ను కలిశారు. ఈ సందర్భంగా సీఎం పరిష్కరించదగిన సమస్యలనే వారు ప్రస్తావించారు. విజయనగరం జిల్లా గర్భాంలో మాంగనీస్ గనులను, పక్కనే సారిపల్లిలో ఇసుక గనుల లీజు కాలం ముగిసిపోయినా రాష్ట్ర ప్రభుత్వం వాటిని రెన్యువల్ చేయడం లేదు. వాటిని త్వరగా రెన్యువల్ చేయాలని నాయకులు కోరగా, వాటిని రెన్యువల్ చేయలేమని పరోక్షంగా స్పష్టంచేశారు. బొగ్గు కొరత వల్ల తాము ప్రతి నెల 80 కోట్ల నుంచి రూ.90 కోట్ల విద్యుత్ వినియోగిస్తున్నామని, అందుకు ఏ నెలకా నెల చెల్లించాలని ఈపీడీసీఎల్ నోటీసులు ఇస్తూ ఒత్తిడి పెడుతోందని, వాటిని వాయిదాలో చెల్లించడానికి అనుమతించాలని ఉక్కు నాయకులు కోరారు. దానికి సీఎం నిరాకరించారు. 'డిస్కమ్‌లకు రూ.లక్ష కోట్ల అప్పులు ఉన్నాయి. మీరు కాకపోతే బిల్లులు సకాలంలో ఇంకెవరు కడతారు?' అంటూ ఎదురు ప్రశ్నించారు. ఆర్థిక ఇబ్బందులు చాలా ఉన్నాయని, ఈ నెల 50 శాతం జీతాలే ఇచ్చారని, సంస్థ నష్టాల్లో ఉందని నాయకులు వివరించగా....జగన్ స్టీల్ ఎ÷–లాంటు నష్టాల్లో ఉందా? అంటూ రెండు మూడుసార్లు రెట్టించి అడిగారు. దాంతో నాయకులు అవాక్కయ్యారు. 2020–21 ఆర్థిక సంవత్సరం తరువాత వరుసగా నష్టాలు వస్తున్నాయనీ, ఇప్పటికి రూ.6 వేల కోట్ల నష్టాల్లో ఉంటే..ఆ విషయమే తెలియదన్నట్టుగా జగన్ మాట్లాడడం వారు జీర్ణించుకోలేకపోయారు.

# కొనసాగుతున్న ఫోన్‌ట్యాపింగ్ విచారణ

### ప్రభాకర్ రావుకు రెడ్ కార్నర్ జారీ చేయలేదు


### ఊహాగానాల వార్తలతో దర్యాప్తునకు విఘాతం

### ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠా అరెస్ట్

### వివరాలు వెల్లడించిన సిపి శ్రీనివాసరెడ్డి


**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ కొనసాగుతోందన్నారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకు రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయలేదని స్పష్టం చేశారు. ఊహాగానాలతో దర్యాప్తును ఇబ్బంది పరుస్తున్నారని అన్నారు. రాజకీయ నేతల ప్రమేయంపై కూడా దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. రాజకీయ నేతల ప్రమేయంపై కూడా దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. ప్రభాకర్ రావును పట్టుకోవడం లేదనేది వార్త అవాస్తవమన్నారు. ప్రభాకర్ దర్యాప్తు అధికారులకు అందుబాటులోకి రాలేదని.. సరైన సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసు వివరాలు వెల్లడిస్తామని చెప్పుకొచ్చారు. ప్రభాకర్ రావు ఎక్కడున్నాడో ఇప్పటివరకు తెలియదన్నారు. ఈ కేసులో నిందితులంతా చాలా స్మార్ట్‌గా, ఇంటలిజెంట్‌గా వ్యవహరించారని తెలిపారు. తమ శక్తి మేరకు ఈ కేసులో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. వ్యక్తిగత జీవితాలకు భంగం కలిగించేలా టాపింగ్ చేశారన్నారు. వ్యక్తిగత జీవితాలలోకి ప్రవేశించడం అనేది ఘోరమైన నేరమన్నారు. నలుగురు పోలీస్ ఆఫీసర్స్ ప్రమేయం ఉందని.. వారిని అరెస్ట్ చేశామని తెలిపారు. ఈ కేసులో మరి కొంత మంది పోలీసులను సాక్షులగా పెట్టామన్నారు. సాక్షుల స్టేట్మెంట్లను రికార్డ్ చేశామన్నారు. అలాగే ప్రభాకర్ రావుపై ఎల్‌వోసీ జారీ చేసినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.ఇదిలావుంటే ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠాను అరెస్ట్ చేశామని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నడుచుకుంటూ వెళుతున్న వారిని టార్గెట్ గా చేసుకొని మొబైల్ స్నాచింగ్ చేస్తున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో మాటల్లో పెట్టి మొబైల్ స్నాచింగ్, నగదు చోరీ చేస్తున్నారని విచారణలో తెలిసిందన్నారు. రాత్రి 10 గంటలు తరువాత ఈ మొబైల్ స్నాచింగ్ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. మూడు కమిషనరేట్ లలో ఇలా మొబైల్ స్నాచింగ్ చేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ లో సీపీ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకు 3 నుండి నాలుగు కేసులు నమోదు అయ్యాయని అన్నారు. ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠాగా గుర్తించామని వెల్లడించారు. 7 కేసులు హైదరాబాద్ లో మొబైల్ స్నాచింగ్ చేసినట్లు గుర్తించామని తెలిపారు. బైక్ దొంగతనం కేసు ఎల్బీ నగర్ కేసు ను ఛేదించామని అన్నారు. సూడాన్ దేశానికి చెందిన 5 మంది ఇల్లిగల్ గా హైదరాబాద్ లో ఉంటున్నట్లు గుర్తించామన్నారు. హైదరాబాద్ లో దొంగతనం చేసిన మొబైల్స్ ను సూడాన్ కి పంపుతున్నారని విచారణలో తెలిసిందన్నారు. నిరుద్యోగ యువతకు జీతాలు ఇచ్చి మొబైల్ స్నాచింగ్ కి చేయిస్తున్నట్టు సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com


# రామాయణం కోసం శ్రమిస్తున్న రణ్‌బీర్




'యానిమల్'తో సూపర్ హిట్ అందుకున్న రణ్‌బీర్ కపూర్ తర్వాత సినిమా కోసం సిద్ధమవుతున్నారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో భారీ వ్యయంతో రూపొందించనున్న 'రామాయణ'లో ఆయన లుక్ కోసం జిమ్‌లో శ్రమిస్తున్నారు. ఎంతోమంది సెలబ్రిటీల వ్యక్తిగత ట్రైనర్ శివోహం.. 'యానిమల్' నుంచి 'రామాయణ' వరకు రణ్‌బీర్ ఎంతో చమటోడ్చినట్లు రాసుకొచ్చారు. 'మూడు సంవత్సరాల నుంచి రణ్‌బీర్ ఎంతో కష్టపడుతున్నారు. జీవితంలో షార్ట్‌కట్‌లు తీసుకోవడం వల్ల సాధించేదేమీ లేదు. మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి తగిన ప్రణాళిక అవసరం. ఆయన సంకల్పం చాలా గొప్పది. మీతో ఇన్నేళ్ల నా ప్రయాణం మర్చిపోలేని జ్ఞాపకాలను ఇచ్చింది. తదుపరి బ్లాక్‌బస్టర్‌కు ముందుగానే శుభాకాంక్షలు' అని రాసుకొచ్చారు. 'యానిమల్' లుక్‌ను కొత్త ఫొటోతో పోలుస్తూ ఒక ఇమేజ్‌ను షేర్ చేశారు. దీనికి 'రామాయణ ది ఫిల్మ్' అనే హ్యాష్ ట్యాగ్‌ను జోడించారు. ఈ చిత్రంలో రణ్‌బీర్ లుక్ అదిరిపోయిందంటూ నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు. ఇటీవలే రణ్‌బీర్ విలువిద్య నేర్చుకుంటున్న ఫొటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ చిత్రం కోసం ఆయన కొన్ని రోజుల పాటు మాంసాహారం, మద్యపానం మానేశారు. భారీ తారాగణంతో నిర్మిస్తున్న 'రామాయణ' అప్‌డేట్స్ కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కొన్ని నెలల పాటు ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకొన్న ఈ సినిమాకు సంబంధించి తాజాగా ముంబయిలోని ఓ స్టూడియోలో చిత్రీకరణ మొదలైంది. ఇందులోని నటీనటులు లుక్‌లు లీక్ కాకుండా ఉండేందుకు సెట్స్‌లోకి సెల్‌ఫోన్‌లను నిషేధించారు. దీనికి తెలుగు వెర్షన్ సంభాషణలు రాసే బాధ్యతను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కు అప్పగించినట్లు సమాచారం. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మూడు భాగాలుగా దీన్ని విడుదల చేయాలని దర్శక నిర్మాతలు భావిస్తున్నారు. తొలి పార్ట్‌ను 2025 దీపావళికి తీసుకురావాలని ఎ÷-లాన్ చేస్తున్నారు.



# వాణిజ్య ప్రకటనలతో మహేశ్ బాబు బిజీ

సూపర్‌స్టార్ మహేష్ సినిమాలు చేస్తూనే మరోపక్క వాణిజ్య ప్రకటనలు, వ్యాపారాలతోనూ బిజీగా ఉన్నారు. ఇప్పటికే ఆయన హైదరాబాద్‌లో ఏషియన్ సంస్థతో కలిసి ఏఎంబి సినిమాస్ పేరుతో మల్టీప్లెక్స్‌ని నిర్వహిస్తున్నారు. ఏషియన్ మహేష్ బాబు మల్టీప్లెక్స్ అనగానే ఒక ల్యాండ్ మార్క్ అయిపోయింది. ఇప్పుడు మహేష్ బాబు తన బిజినెస్‌ని మరింత పెంచుతున్నారు. మరోసారి ఏషియన్ సంస్థతో కలిసి ఇదే ఏఎంబి పేరుతో బెంగళూరులో మల్టీప్లెక్స్ మొదలు పెట్టబోతున్నారు. ఇక ఈ మల్టీప్లెక్స్ నిర్మాణానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఏషియన్ సంస్థ ఒక అధికారిక ప్రకటన రిలీజ్ చేసింది. ఈ పూజా కార్యక్రమాలలో ఏషియన్ సంస్థ చీఫ్ సునీల్ నారంగ్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు, కన్నడ నిర్మాత రాక్‌లైన వెంకటేష్ ఉన్నాయి. ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అయితే మహేష్‌బాబు కుటుంబ సభ్యులు ఎవరూ ఈ వేడుకలో పాల్గొనలేదు. 'నమ్మ బెంగళూరు ఆట చూస్తావా? మీ అభిమాన ఎఎంబీ సినిమాస్ ఇప్పుడు బెంగళూరులో అడుగుపెట్టబోతోంది. నేడే పూజా కార్యక్రమాలు జరిగాయి' అని ఎఎంబీ సినిమాలో అధికారిక ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన పోస్ట్‌కు మహేష్ రీపోస్ట్ చేశారు.






# గోట్ సినిమా కోసం శ్రీలీలకు ఆఫర్ ?

దర్శకుడు వెంకట్ ప్రభు సినిమాలకు ఓ ప్రత్యేకత ఉంటుంది. టెక్నికల్‌గా హైలో ఉంటుంది. స్క్రీన్ మొత్తం నటీనటులు కనిపిస్తారు. విజయ్‌తో ఆయన తెరకెక్కిస్తున్న గోట్ చిత్రంలోనూ ఇవి కొనసాగుతున్నాయని టీమ్ చెబుతోంది. ఈ చిత్రం తర్వాత తన 69వ చిత్రం చేసి విజయ్ నటనకు స్వస్తి పలకనున్నారనే టాక్ కొంతకాలంగా వినిపిస్తోంది. వెంకట్‌ప్రభు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఏజీఎస్ ఎంటర్‌టెయిన్‌మెంట్ సంస్థ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. నటి మీనాక్షి చౌదరి, స్నేహ, లైలా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రశాంత్, ప్రభుదేవా, వైభవ్, ప్రేమ్‌జీ, మైక్ మోహన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 5న వినాయక చవితి సందర్భంగా విడుదల చేయనున్నట్లు యూనిట్ వర్గాల నుంచి సమాచారం. అయితే ఈ చిత్రం గురించి ఓ వార్త నెట్టింట హాల్‌చల్ చేస్తోంది. ఇందులో ఓ పత్యేక పాత్రలో త్రిష తళుక్కుమన బోతున్నట్లు వార్తలు వచ్చాయి.



# షాహిద్‌కు పెద్ద ఫ్యాన్‌ను..మృణాల్ ఠాకూర్

షాహిద్ కపూర్ హీరోగా దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన చిత్రం 'జెర్సీ'. నాని కథానాయకుడి గా తెలుగులో వచ్చిన 'జెర్సీ' రీమేక్‌గా రూపొందింది. ఇందులో షాహిద్ సరసన మృణాల్ ఠాకూర్ నటించారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో ఆ సినిమాలోని ఓ సన్నివేశాన్ని గుర్తుచేసుకున్నారు.'నేను షాహిద్ కపూర్‌కు అభిమానిని. ఆయనతో కలిసి నటించే అవకాశం రాగానే వెంటనే ఓకే చెప్పాను. మొదటిరోజు షూటింగ్‌లో ఆయన నవ్వు చూస్తూ చాలాసేపు అలానే ఉండిపోయా. మీ నవ్వు తెరపై ఎలా ఉందో నిజంగా కూడా అలాగే ఉందని చెప్పాను. ఆయనతో నటించిన రోజులను జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేను. మంచి కో-స్టార్. అంతపెద్ద స్టార్‌తో నటించాలంటే మొదట ఇబ్బందిగా అనిపించింది. వారం తర్వాత అలవాటు పడ్డాను. ఆ సినిమాలో ఒక సన్నివేశంలో నటించాలంటే చాలా భయపడ్డాను. అందులో షాహిద్ కపూర్‌ను కొట్టే సన్నివేశం చాలా కఠినమైనది.



# షాహిద్‌ను డైరెక్ట్ చేయనున్న వంశీపైడిపల్లి

బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ తెలుగు దర్శకులతో సినిమాలు ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే షాహిద్ కపూర్ సందీప్ రెడ్డి వంగాతో 'కబీర్ సింగ్', గౌతమ్ తిన్ననూరితో 'జెర్సీ' చేశాడు. ఈ రెండు సినిమాలు తెలుగు రీమేక్ లే కావడం విశేషం. వాటిలో 'కబీర్ సింగ్' బ్లాక్ బస్టర్ గా నిలవగా.. 'జెర్సీ' మాత్రం విమర్శకుల ప్రశంసలు అందుకున్నప్పటికీ, బాక్సాఫీస్ దగ్గర ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. అయితే ఈ సినిమాల అనంతరం షాహిద్ మరో టాలీవుడ్ దర్శకుడిని లైన్‌లో పెట్టినట్లు తెలుస్తుంది.'బృందావనం, 'ఎవడు', 'మహర్షి, 'వారసుడు' సినిమాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న వంశీ పైడిపల్లి తో షాహిద్ తన నెక్స్ మూవీ చేయబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి షాహిద్‌తో సంప్రదింపులు జరుపగా ఓకే చెప్పినట్లు తెలుస్తుంది. పాన్ ఇండియా మూవీగా రూపొందనున్న ఈ చిత్రానికి దిల్ రాజ్ నిర్మాతగా వ్యవహరించనున్నట్లు సమాచారం. ఇక ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



## పలు వివాహాలలో పాల్గొని నూతన జంటలను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం జరిగిన పలు వివాహ వేడుకలలో రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని విఆర్ గార్డెన్స్ లో జరిగిన వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన సంకినేని మల్లయ్య కూతురు వివాహంలో రాయపర్తి మండల కేంద్రానికి చెందిన ముద్రబోయిన కొమురయ్య కూతురి వివాహంలో తీర్మాల యాపల్లి గ్రామానికి చెందిన దొంతరబోయిన రాజయ్య కుమారుడి వివాహం వర్ధన్నపేట ఏబిఎస్ ఫంక్షన్ హాల్లో జరగగా ఈ వివాహానికి మరియు రాగన్నగూడెం గ్రామంలో బాలాగోని కుమారస్వామి కుమారుడి వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి ఎంపీపీ జీనుగు అనిమిరెడ్డి జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు మండల పార్టీ నాయకులు కంది ప్రభాకర్ ఎంపీటీసీ అయిత రామచందర్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ను కలిసిన జనగామ కలెక్టర్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సందర్భంగా వరంగల్లో జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణవీర్ చంద్ గారికి జనగామ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రిజ్వానా బాషా షేక్ కలిసి మర్యాదపూర్వకంగా మొక్కను అందజేశారు.

## మృతురాలికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని , సన్నూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘదే రణధీర్ రెడ్డి తల్లి ఘదే వినోద ఈ రోజు ఉదయం మరణించగా వారి పార్ధివ దేహనికీ పూలమాల వేసి,నివాళులర్పిచి వారి కుటుంబ సభ్యులను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డీ పాలకుర్తి సోమనాధ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు మండల ఎస్టి సెల్ అధ్యక్షులు గుగులోత్ శ్రీను మండల నాయకులు రెంటాల గోవర్ధన్ రెడ్డీ, సమ్మయ్య,గుగులోత్ యాకుబ్,దేదావత్ రామా,కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమంతానికి హాజరైన ఝాన్సీ రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని మైలారం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉలేంగుల నర్సయ్య గారి కోడలు శ్రీమంతం శుక్రవారం రోజు జరగగా ఈవేడుకకు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఝాన్సి రెడ్డి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సోమా రాజశేఖర్, గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ ముఖ్యనాయకులు, మహిళా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# అద్దె బకాయిలు చెల్లించలేదని... ఈఎస్ఐ డిస్పెన్సరీకి తాళం వేసిన యజమాని

## ఇబ్బందులు పడ్డ రోగులు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

అద్దె బకాయిలు చెల్లించలేదని మిర్యాలగూడ లోని ఈఎస్ఐ డిస్పెన్సరీకి భవన యజమాని తాళం వేశారు. దీంతో శుక్రవారం వైద్య సేవలు నిలిచిపోయి రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



వివరాలకు వెళితే నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురంలో కార్మికులకు వైద్య సేవలు అందించే ఈఎస్ఐ డిస్పెన్సరీ ఆసుపత్రిని 2017లోకి అద్దె భవనంలోకి మార్చారు. రెండు సంవత్సరాల పాటు సక్రమంగా అద్దె చెల్లించిన ఈఎస్ఐ ఉన్నతాధికారులు బడ్జెట్ లేదని గత 19 నెలలుగా అద్దె బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. వరంగల్ రీజియన్ పరిధిలో 15 డిస్పెన్సరీలు ఉండగా స్వంత భవనాలు పోను మిగిలిన అద్దె భవనాల్లో కొనసాగుతున్న డిస్పెన్సరీలకు గత కొన్ని నెలలుగా అద్దె బకాయిలు పెండింగ్ లో పడ్డాయి. ఈ విషయంపై గత ప్రభుత్వంలో ఉన్నత అధికారులు పలుమార్లు అద్దె బకాయిలు చెల్లించాలని విజ్ఞప్తి చేసిన నిధులు లేక నిలిచిపోయాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడంతో అద్దె బిల్లులు వస్తాయని ఆశించిన భవనాల యజమానులకు తీవ్ర నిరాశ ఎదురైంది. అద్దెలు రాకపోవడంతో భవనాల యాజమాన్యాలు పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లి నిధులు విడుదల చేయాలని పలుమార్లు కోరారు. అయిన అద్దె బకాయిలు




రాకపోవడంతో మిర్యాలగూడలోని భవన యజమాని కర్నాటి కృష్ణ డిస్పెన్సరీకు తాళం వేశారు. 19 నెలల బకాయిలు సుమారు 8.23 లక్షల వరకు పెండింగ్ లో ఉన్నాయి. డిస్పెన్సరీ ఆసుపత్రికి తాళం వేయడంతో ఓపిలు నిలిచి పోయాయి. దీంతో వైద్య సేవలు కూడా పూర్తిగా నిలిచిపోయాయి. వైద్య సేవలు పొందెందుకు, మందుల కోసం ఆసుపత్రికి వచ్చిన రోగులు సేవలు లేకపోవడంతో నిరాశతో తిరిగి వెళ్ళిపోయారు. శని, ఆదివారాలు ఆసుపత్రికి సెలవు ఉండడంతో దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడే రోగులు మందులు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## పలుమార్లు ఉన్నతాధికారులకు అడిగాం....... యజమాని కృష్ణ

తన భవనాన్ని 2017లో ఈఎస్సీ ఆసుపత్రి డిస్పెన్సరీకి అద్దెకు ఇచ్చాను. ముందు రెండు సంవత్సరాలు పాటు సకాలంలో అద్దె బిల్లులు చెల్లించారు. 2019 నుంచి అప్పుడప్పుడు అద్దె బిల్లులు ఇస్తున్నారు. అయిన ఓపిక పట్టాము. గత 19 నెలల నుంచి అద్దె బిల్లులు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాము. గతంలో సంవత్సరానికి ఓసారి అద్దెలు చెల్లించేవారు. ఇప్పుడు ఏకంగా 19 నెలలుగా అధికారులు, ప్రభుత్వం అద్దె బిల్లులు ఇవ్వకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం. ఈ విషయంపై ఇప్పటికే ప్రభుత్వం ఉన్నత అధికార దృష్టికి తీసుకెళ్లాం తప్పని పరిస్థితిలో భవనానికి తాళం వేయాల్సి వచ్చింది.

## ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.....ఆస్పత్రి డాక్టర్ అరుణాచలం

భవనం అద్దె బకాయిల విషయంపై ఇప్పటికే అనేకమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఈ భవనానికి నెలకు 45,765 రూపాయల చొప్పున చెల్లిస్తున్నాం. గత 19 నెలలుగా అద్దే బకాయి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఈఎస్ఐ ఆసుపత్రులు, డిస్పెన్సరీల పరిస్థితి ఇంతే ఉందన్నారు. ఈ విషయంపై ఇప్పటికే రీజియన్ డైరెక్టర్కు సమాచారం ఇచ్చామన్నారు. నిధుల విడుదల కోసం అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని రీజినల్ జాయింట్ డైరెక్టర్ పెండింగ్ ఉన్న అద్దె బకాయిల చెల్లింపు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

# సివిల్స్ లక్ష్య సాధనే ధ్యేయం

## ఏంఇసిలో స్టేట్ 2వ ర్యాంక్ తోట పూజిత నాయుడు



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సివిల్స్ లక్ష్య సాధనే ధ్యేయంగా చదువుతున్నాననిఅవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ లో విద్యనభ్యసిస్తూ ఏంఇసిలో స్టేట్ 2వ


TELANGANA STATE BOARD OF INTERMEDIATE EDUCATION, HYDERABAD
Intermediate Public Examination, MARCH-2024, First Year (General)
Memorandum of Marks
2462108966
TIRTA POOJITHA NAIDU
T NARAYAN RAO
T SANGEETHA LAXMI
62/62256
FEMALE ENGLISH
TOTAL 495 *FOUR**NINE***FIVE*
A GRADE 24-04-2024





ర్యాంక్ సాధించిన తోట పూజిత నాయుడు అన్నారు. శుక్రవారం విలేఖర్లతో మాట్లాడుతూ సీఏ కోర్స్ లో భాగంగా ఏంఇసిలో స్టేట్ 2వ ర్యాంక్ సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఉజ్వల భవిష్యత్తుకై చక్కటి ప్రణాళికతో చదువుతున్నానని, అంతిమ లక్ష్యం సివిల్స్ సాధన అన్నారు. ఏంఇసిలో 500 మార్కులకు గాను 495 మార్కులు సాధించి రాష్ట్రంలోనే ద్వితీయ స్థానాన్ని పొందుకున్నానని, తమ కళాశాల అధ్యాపకులు సైతం ఉన్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్నారని చెప్పారు. సాధించిన విజయాన్ని గుర్తుచేసుకుంటూ మరింత ముందుకు సాగుతానన్నారు. స్టేట్ 2వ ర్యాంక్ సాధించిన తోట పూజిత నాయుడును కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ఉజ్వల భవిష్యత్తుకు ఉత్తమమైన సాధన లక్ష్యంగా మరింత ముందుకు సాగాలని ప్రముఖ రియల్టర్, లయన్స్ క్లబ్ నేత జనపరెడ్డి రవీందర్ ఆకాంక్షించారు.

## ఐకెపి సెంటర్ ని సందర్శించిన జిల్లా అడిషనల్ డి ఆర్ డి ఓ శారద

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్ ని శుక్రవారం జిల్లా అడిషనల్ డి ఆర్ డి ఓ శారద సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. గన్ని బ్యాగుల కొరత ఏమైనా ఉందా అని అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం నిల్వ ఎంత ఉందని తెలుసుకున్నారు. వేసవికాలం దృష్ట్యా మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు.వారి వెంట ఏపిఎం వినోద్ కుమార్, సీసీలు సత్యనారాయణ శ్రీశైలం సత్తయ్య కమిటీ మెంబర్లు ఇందిరా ఫలానా భవాని యాదమ్మ రైతులు తదితరులున్నారు.



## ఓటర్లకు ఆహ్వానం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



ఎన్నికల పండగ సందర్బంగా నూతన పోలింగ్ కేంద్రం ఓటర్లకు నల్లగొండ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆహ్వానాలు పంపారు. జిల్లాలోని మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో 263 పోలింగ్ కేంద్రాలుండగా ఓటర్ల సౌకర్యార్థం అదనంగా దామరచర్ల మండల కేంద్రంలో పోలింగ్ బూత్ నెంబర్ 200 ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అయిన హరిచం దన సంతకం చేసిన ఆహ్వాన పత్రంలో భారత ఎన్నికల సంఘం ప్రధాన ఉద్దేశ్యం ఏ ఒక్క ఓటర్ మిగిలి పోకూడదు లక్ష్యాన్ని సాధించే దిశలో రాబోయే పార్లమెంట్ఎన్నికలు -2024లో ఓటు వేయడానికి అనుకూలంగా పోలింగ్ కేంద్రం చేరువ చేసే ప్రయ త్నంలో గతం కంటే నివాసనికి దగ్గరగా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సదావకాశాన్ని, ఓటు హక్కును వినియోగించుకోవా లని ఆహ్వానం లో కోరారు. దామరచర్ల పోలింగ్ కేంద్రంలోని 330 మంది ఓటర్లకు ఆహ్వానాలు ఇస్తామని మిర్యాలగూడ ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు తెలిపారు. వారిని చైతన్య పరుస్తామన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు

### మునిసిపల్ కమీషనర్ యూసుఫ్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఏమేమి ఉండాలో పరిశీలించి గుర్తించామని మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ తెలిపారు. శుక్రవారం కొన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించామని తెలిపారు. పట్టణంలోని తాళ్లగడ్డ పోలింగ్ కేంద్రాలు 62, 65, 66లలో బుల్బులు, ఫ్యాన్లు లేవని, చైతన్య నగరలోని పోలింగ్ కేంద్రం 114లో ఫ్యాన్లు, లైట్లుటాయిలెట్ లేవని, ఆదిత్యాస్కూల్ 113 పోలింగ్ కేంద్రంలో ఫ్యాన్, బంగారిగడ్డ జిల్లా పరిషత్ హై స్కూల్ పోలింగ్ కేంద్రంలో ఫాన్స్, శాంతినగర్ కమ్యూనిటీ హాలు పోలింగ్ కేంద్రాల్లో టాయిలెట్ లేవని పేర్కొన్నారు. ఈ విషయాలు ఉన్నతాధికారులకు నివేదించి ఏర్పాట్లకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఆయన వెంట మునిసిపల్ ఇంజనీర్ వెంకన్న, ఏఇ వినోద్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణలున్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



వార్త 2లో



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శనివారం, 27 ఏప్రిల్ 2024 పేజీలు : 8

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి




## జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మానిక్ రావు సూర్య వంశీ



నల్గొండ, అక్షిత ప్రతినిధి :

లోక్ సభ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీల కులు మనోజ్ కుమార్ మానిక్ రావు సూర్య వంశీ కోరారు. శుక్రవారం అయన జిల్లా కలెక్టర్ కార్యా లయం లోని సమావేశ మందిరంలో అన్ని రాజకీయ పార్టీలో ప్రతినిధులతో సమా వేశం నిర్వ హించారు. లోకసభ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా అన్ని పార్టీలకు అందిందా? ఏవైనా సమస్యలు ఉన్నాయా?...మిగతా 2లో



## అభ్యర్థులకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి

వార్త 8లో



## ఓటర్ స్లిప్పుల పంపిణిని పరిశీలించిన తహసీల్దార్ హరిబాబు

వార్త 8లో



## పట్టభద్రుల ఎన్నికలకు రాజకీయ పక్షాలు సహకరించాలి

### కలెక్టర్ హరి చందన

వార్త 2లో



వార్త 2లో

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు పూర్తి చేయాలి ...డిఇఓ బిక్షపతి

# ఓటర్ స్లిప్పుల పంపిణి షురూ



వార్త 2లో



## కొమ్మూరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

వార్త 8లో

# శ్రీశ్రీశ్రీపార్వతిరామలింగేశ్వరస్వామి ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన

**వేములపల్లి అక్షితప్రతినిధి:**

వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో శ్రీశ్రీశ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు నేత్రుత్వంలో దాతలు మిర్యాల రాంమూర్తి, పైడిమర్రి కేశవులు ఆర్థిక సహకారంతో గ్రామ ప్రజల సౌకార్యర్థం నూతనంగా నిర్మాణం చేపట్టానున్న శ్రీశ్రీశ్రీ పార్వతి రామలింగేశ్వరస్వామి ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు శుక్రవారం భూమిపూజ నిర్వహించి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో అత్యధిక జనాభా కలిగి అణగారిన వర్గాలకు చెందిన ప్రజలు అధికంగా ఉన్నటువంటి అమనగల్లు గ్రామంలో పంక్షన్ హాల్ లేకపోవడంతో గ్రామ ప్రజలు వివాహాది శు భకార్యాలు నిర్వహించేందుకు దూరప్రాంతాల్లో ఉన్నటువంటి పంక్షన్ హాల్లకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉందేవిధంగా శ్రీశ్రీశ్రీపార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయం సమీపంలో నూతనంగా పంక్షన్ హాల్ నిర్మాణం చేసేందుకు సంకల్పించచడం జరిగిందన్నారు. పంక్షన్ హాల్ నిర్మాణం సకాలంలో పూర్తి చేసేందుకు దాతలు మిర్యాల రాంమూర్తి, పైడిమర్రి కేశవులు ను అదర్శాంగా తీసుకోని మరికొంత మంది దాతలు ముందుకు రావాలని కోరారు. అనంతరం దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ళ వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో దాతలను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొండ వెంకన్న వాకిటి బిక్షం





వలంపట్ల అబ్రహం పిల్లల కృష్ణయ్య మిర్యాల బిక్షం ఎలికంటి లింగారావు వలంపట్ల ప్రవీణ్ పిల్లల సందీప్ దొండ మోహన్, గ్రామ పురాప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికలకు రాజకీయ పక్షాలు సహకరించాలి ..కలెక్టర్ హరి చందన

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల షెడ్యూల్ ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించినందున పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన కోరారు. శుక్రవారం ఆమె పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ విషయమై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు కేంద్ర ఎన్నికల సంఘం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం పట్టబదుల ఎమ్మెల్సీ ఎన్నికలకు మే 2న నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని, ఆ రోజు నుండి మే 9 వరకు నామినేషన్ల స్వీకరణ, మే 10న నామినేషన్ల పరిశీలన, మే 13న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. మే 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పట్టబద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం పోలింగ్ ఉంటుందని, జూన్ 5న కౌంటింగ్ ఉంటుందని, జూన్ 8వ తేదీ నాటికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని ఆమె వెల్లడించారు. ఈ ఎన్నికలకు సంబంధించి నల్గొండ జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించడం జరుగుతుందని, 12 జిల్లాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఓటర్లు ఉంటారని, 37 మంది ఏఆర్వోలు పట్టబదుల ఎమ్మెల్సీ ఎన్నికల ఏఆర్వోలుగా వ్యవహరిస్తారని తెలిపారు.




పట్టబద్రులఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 600 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 1400 పైబడి ఉన్న పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదించడం జరిగిందని ఆ వివరాలు రావలసి ఉందని ఆమె వివరించారు. మొత్తం 4,91,396 మంది ఓటర్లు ఉన్నారని, పోలింగ్ కేంద్రాలు తదితర అంశాలకు సంబంధించి ఇదివరకే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందని, ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి,వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్, పోలీస్ పరిశీలకులు అమోఘజీవన్ గాంకర్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.




# ఓటర్ స్లిప్పుల పంపిణి షురూ ...ఆర్డీఓ శ్రీనివాస్ రావు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం పరిధిలో ఓటర్ స్లిప్పుల పంపిణి ప్రారమయిందని మిర్యాలగూడ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవ ర్గంలో సుమారు 2,36,304 మంది పురుష, మహిళా ఓటర్లకు ఆయా పోలింగ్ కేంద్రాలలో బూత్ లెవెల్ ఆఫీసర్ల (బిఎల్ఓలు)కు పంపిణి బాధ్యత ఇచ్చామని వారు ఇంటింటికి తిరిగి ఇస్తారని తెలిపారు. స్లిప్పులను ఓటర్లు మే 13వరకు భద్ర పర్చుకుని అందరు పోలింగ్ లో పాల్గొని పోలింగ్ శాతాన్ని పెంచాలని కోరారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగు నీటి సౌకర్యం కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రధమ చికిత్స కౌంటర్ ఏర్పాటు చేస్తున్నామని, వాటిలో వడదెబ్బకు గురి కాకుండ ఓఆర్ఎస్ పాకెట్ల పంపిణి చేస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట స్థానిక తహసీల్దార్ ఎన్.హరిబాబు, కార్యాలయ పరిపాలన అధికారి ఉన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు పూర్తి చేయాలి ...డిఇఓ బిక్షపతి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

అమ్మ ఆదర్శ పాఠశాల కింద అన్ని పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అన్ని పనులు వేసవి సెలవుల లోపు పూర్తి చేయాలని నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి బి.బిక్షపతి కోరారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్ పల్లి ప్రాథమిక పాఠశాలలో మూత్రశాలల ఆధునికీకరణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. టైల్స్, బేసిన్స్ నాణ్యమైన కంపెనీ ద్వారా మాత్రమే కనుగోలు చేయాలని పేర్కొన్నారు. పాఠశాల పునః ప్రారంభం నాటికి విద్యుద్దీకరణ, తాగునీటి సౌకర్యం, మైనర్ రిపేర్లు, మూత్రశాలల ఆధునికీకరణ, అవసరాన్ని బట్టి నూతన మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయంతో తరచుగా పాఠశాలలు సందర్శించి పనులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మిర్యాలగూడ మండలంలో పనులు వేగవంతంగా చేయిస్తున్న పంచాయతీరాజ్ ఎఇ ఆదినారాయణను అభినందించారు. ఆయన వెంట మండల విద్యాధికారి ఎం.బాలాజీనాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల ప్రవర్తనా నియ మాలని పాటిస్తున్నారా? అని అడిగారు. ఎక్కడైనా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరిగినట్లయితే తక్షణమే తమ దృష్టికి తీసుకువస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈవీఎం ద్వారా పోలింగ్ రోజు నిర్వహించే మాక్ పోల్ విషయం ముందే తెలియజేశారా అని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని, సి-విజిల్ ఆప్, సువిధ తదితర అంశాల గురించి ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులతో అడిగి తెలుసుకు న్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్ మాట్లాడుతూ పోటీలో ఉన్న అభ్యర్థులు, పార్టీలు వారికి సంబంధించిన ఎన్నికల ఖర్చుల నిర్వహణను పక్కగా నిర్వహించాలని, రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని అన్నారు

# సూర్యాపేట వ్యవసాయ మార్కెట్లో గందరగోళం



## ప్లాస్టిక్ బ్యాగుల్లో కాంటా వేయమంటున్న హమాలీలు

## కాంటాలు ఆగడంతో ఆగ్రహించిన రైతులు జాతీయ రహదారిపై రాస్తారోకో

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

శుక్రవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ప్లాస్టిక్ బ్యాగులలో కాంటాలు వేయమంటూ హమాలీలు ఆగ్రహించి వెళ్లిపోయారు. అప్పటికే వ్యవసాయ మార్కెట్లో ధాన్యపు టెండర్ ప్రక్రియ ఈ నామ్ పూర్తయింది. అయితే బస్తాలలో ధాన్యం నింపడం, కాంట వేయడం, ట్రేడర్కు అప్పగించడం మిగిలింది. శుక్రవారం దాదాపు 30 వేల బస్తాలకు పైగా ధాన్యం సూర్యపేట వ్యవసాయ మార్కెట్కు వచ్చింది. ధర మాత్రమే నిర్ణయించడం, బస్తాలలో ధాన్యాన్ని నింపకుండా హమాలీలు ఆకస్మికంగా వెళ్లిపోవడంతో రైతులు ఆందోళనకు దిగారు. జాతీయ రహదారి 65 పై రాస్తారోకో, ధర్నా చేపట్టారు. ఈ విషయంలో వ్యవసాయ మార్కెట్ అధికారులతో పలుమార్లు చర్చించి విన్నవించిన రైతులు విసిగిపోయి తప్పదనుకొని ఆందోళన చేపట్టారు. వ్యవసాయ మార్కెట్ వద్ద జాతీయ రహదారి 65 పై రాస్తారోకో ధర్నా నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు వెంటనే స్పందించి సూర్యాపేట ఆర్డీఓ, ఎంఆర్ఓ, వ్యవసాయ మార్కెటింగ్ అధికారులతో ఫోన్లో సంప్రదింపులు జరిపి శనివారం ధాన్యాన్ని కాంటా వేయిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

# చేవెళ్ల లో బి.ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపించి గులాబీ జెండా ఎగురవేస్తాం.. ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు మద్దతుకై వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రిక్షాపుల్లర్స్ కాలనీ మరియు పలు కాలనీలలో గౌరవ మాజీ కార్పొరేటర్ శ్రీ మాధవరం రంగారావు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు బా లింగ్ గౌతమ్ గౌడ్, మండగడ్డ విమల్ కుమార్ పలువురు నాయకులు ,కార్యకర్తలతో ఇంటిటి ప్రచారం చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ చేవెళ్ళ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అఖండ విజయం ఖాయం అని ధీమా వ్యక్తంచేశారు. వరుసగా మూడో సారి హ్యాట్రిక్ గా బి.ఆర్.ఎస్ పార్టీ చేవెళ్ళ పార్లమెంట్ స్థానం ను కైవశం చేసుకుంటుందని తన ఆశా భావంనూ ఈ సంధర్భంగా వ్యక్తం చేశారు.

# పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తాం...

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజువల్ భాషా షేక్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలను పటిష్టంగా చేపడుతున్నామని, పారదర్శ కంగా నిర్వహిస్తామని జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ తెలిపారు.శుక్రవారం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ తీరును ఎన్నికల వ్యయ పరిశీలకులు, ఎన్నికల పోలీస్ పరిశీలకుల సమక్షంలో వరంగల్ ఎస్సి నియోజక వర్గంలో సెగ్మెంట్ ల వారీగా ఆయా జిల్లా కలెక్టర్ లతోను రిట ర్నింగ్ అధికారులను ఆడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ ఎన్నికల నిర్వహణ తీరును వివరిస్తూ... వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 7సెగ్మెంట్ లకు గాను జనగామజిల్లాలోని పాలకుర్తి, ఘన్పూర్ స్టేషన్ అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయన్నారు. జిల్లాలో ఎన్నికల వ్యయ పరిశీలకులు పర్యటించి సూచనలు, సలహాలు ఇచ్చారని, వెబ్ కాస్టింగ్, సిసి కెమెరా లు అదనంగా ఏర్పాటు చేయనున్నామన్నారు.ఎన్నికల విధులను నిర్వహించేందుకు పోలింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఓటరు సమాచార స్లిప్ లను పంపిణీ కూడా చేపట్టామన్నారు. పోస్టల్ బ్యాలెట్ ల జారీ ప్రక్రియ పూర్తి చేశామన్నారు.హోమ్ ఓటింగ్ కు ఏర్పాట్లు పూర్తిచేసామన్నారు.అనంతరంపాలకుర్తి రిటర్నింగ్ అధికారి బి. రోహిత్ సింగ్ వివరిస్తూ... పాలకుర్తి నియోజకవర్గం లో 296 పోలింగ్ కేంద్రాల తో పాటు రెండు ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలు కలిపి మొత్తంగా 298 ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో 2,54,959 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.125% చొప్పున %జఖ, దీఖ% లని కేటాయించడం జరిగిందని, 140 శాతంగా వివి ఫ్యాట్ లను కేటాయించడం జరిగిందన్నారు. క్రిటికల్ 21 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. వెబ్ కాస్టింగ్ పోలింగ్ కేంద్రాలకు సిసి కెమెరాలు



ఏర్పాటు చేశామని, అవసరమైన పోలింగ్ కేంద్రం లకు బయట కూడా ఏర్పాటు చేశామన్నారు.11 ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేశామన్నారు.స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డి.ఎస్. వెంకన్న వివరిస్తూ... నియోజక వర్గంలో 290 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మరో5 ఆక్సలరీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా మొత్తంగా 295 ఉన్నాయన్నారు.28 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, పోలింగ్ కేంద్రాలలో లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నియోజకవర్గం లో 2,54,110 మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు.ఓటర్ సమాచార స్లిప్పులను పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ద్వారా 7.46 లక్షల రూపాయలు సీజ్ చేయడం జరిగిందన్నారు. మద్యం ఇతరత్రా వాటి క్రింద బుక్ చేయటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, అధికారులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తాం...

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలను పటిష్టంగా చేపడుతున్నామని, పారదర్శకంగా నిర్వహిస్తామని జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వానా భాషా షేక్ తెలిపారు.శుక్రవారం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ తీరును ఎన్నికల వ్యయ పరిశీలకులు, ఎన్నికల పోలీస్ పరిశీలకుల సమక్షంలో వరంగల్ ఎస్సి నియోజక వర్గంలో సెగ్మెంట్ ల వారీగా ఆయా జిల్లా కలెక్టర్ లతోను రిటర్నింగ్ అధికారులను ఆడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వానా



భాషా షేక్ ఎన్నికల నిర్వహణ తీరును వివరిస్తూ... వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 7సెగ్మెంట్ లకు గాను జనగామజిల్లాలోని పాలకుర్తి, ఘన్పూర్ స్టేషన్ అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయన్నారు. జిల్లాలో ఎన్నికల వ్యయ పరిశీలకులు పర్యటించి సూచనలు, సలహాలు ఇచ్చారని, వెబ్ కాస్టింగ్, సిసి కెమెరా లు అదనంగా ఏర్పాటు చేయనున్నామన్నారు.ఎన్నికల విధు లను నిర్వహించేందుకు పోలింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగి ందన్నారు. ఓటరు సమాచార స్లిప్ లను పంపిణీ కూడా చేపట్టామన్నారు.



# ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు ఎన్నికల పరిశీలకులు

## బండారి స్వాగత్ రణ్వీర్ చంద్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

లోక్ సభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కలెక్టర్లు, ఎస్పీలతో పాటు వరంగల్ పశ్చిమ, పరకాల, వర్ధన్నపేట, భూపాలపల్లి, స్టేషన్ ఘన్ పూర్, పాలకుర్తి, వరంగల్ తూర్పు నియోజకవర్గాల ఏఆర్వోలు, డీసీపీలు, ఏసీపీలతో పోలింగ్ కేంద్రాలు, భద్రతా, పోస్టల్ బ్యాలెట్, ఫెసిలిటేషన్ సెంటర్లు, ఇప్పటి వరకు నమోదైన కేసులు, ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ వివరాలు, తదితర ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే, ఏ ఆర్ ఓ లు డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, కే శ్రీనివాస్, డి ఎస్ వెంకన్న, రోహిత్ సింగ్, నారాయణ, వెంకటయ్య, మంగీలాల్, సీదం దత్తు, రాధిక గుప్తా, వై వి గణేష్, ఉప ఎన్నికల అధికారులు పీయూష్ కుమార్, సంధ్యారాణి, రాధిక గుప్తా, కే వెంకటేశ్వర్లు, జిల్లా ఎన్నికల పోలీస్ నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ భండారి స్వాగత్ రన్వీర్ చంద్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సదుపాయాలను కల్పించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ఎక్కడ కూడా పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా. ఆర్ ఓ ప్రావీణ్య వరంగల్ పార్లమెంట్ పరిధిలోని 7 అసంబ్లీ సెగ్మెంట్లలో సిద్ధం చేసిన పటిష్ట ప్రణాలికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆర్ ఓ ప్రావీణ్య మాట్లాడుతూ పాలకుర్తి, స్టేషన్ ఘన్పూర్, వరంగల్ పశ్చిమ, పరకాల, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, భూపాలపల్లి అసంబ్లీ సెగ్మెంట్లలోని 1908 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది, ఈవిఎం ల మొదటి రాండమైజాషన్, రెవిన్యూ జిల్లాల వారిగా పోలింగ్ సిబ్బంది 2వ రాండమై జాషన్ పూర్తయిందని అన్నారు. గుర్తించిన 247 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్ కాస్టింగ్ తో పాటు అధిక పోలీస్ బలగాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 21 ఎఫ్ ఎస్టీ, 21 ఎస్ ఎస్ టి, 11 వి ఎస్టి, 7 అకౌంటింగ్ బృందాలను షిఫ్టుల వారీగా నిత్యం గట్టి నిఘా ఉంచుతూ ఎంసిసి పక్కాగా అమలు చేస్తూ ఎలాంటి ధన, వస్తూ రవాణా జరుగకుండా చర్యలు తీసుకొంటు ఇప్పటికే 5 కోట్ల 29 లక్షల 51 వేల 587 రూపాయలు సీజ్ చేశామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో సమీకృత ఎన్నికల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా 167, సి విజిల్ ద్వారా 32, సోషల్ మీడియా ద్వారా ఎన్నికలకు సంబంధించి న వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించామని ఆర్ ఓ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై 355 ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేసినట్లు తెలిపారు. సువిధ ద్వారా 388 అనుమతులు మంజూరు చేశామని, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను ప్రణాలిక బద్ధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్లో మౌలిక వసతులు కల్పించి ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకునే విధంగా చూస్తున్నామని అన్నారు. స్వీప్ కార్యక్రమాల ద్వారా యువ, వృద్ధ ఓటర్లలో వివిధ ప్రచార మాధ్యమాల, సాంస్కతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కలగజేస్తూ, ముఖ్యంగా పట్టణ ప్రాంతంలో ఓటు నమోదు శాతం పెంచేలా, ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకొనేలా చర్యలు తీసుకొంటున్నామని తెలిపారు. వచ్చే నెల 3 నుండి హొమ్ వోటింగ్ కు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.

**వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ**

సమన్వయంతో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి తీసుకుంటున్న చర్యలు,సమస్యాత్మక ప్రాంతాల్లో చేపడుతున్న చర్యలు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, జిల్లా భౌగోళిక పరిస్థితుల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ నవీన్ సైనీ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లా పరిధిలో వరంగల్ పశ్చిమ, పరకాల నియోజక వర్గాలు ఉన్నాయని, ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ రోజున ఇబ్బందులు పడకుండా సదుపాయాలను కల్పనకు చర్యలు తీసుకుం టున్నట్లు పేర్కొన్నారు. ఈవీఎంలు, ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ చేసినట్లు తెలిపారు. అనంతరం వ్యయ పరిశీలకులు దిలీబన్, ధిరజ్ సింగా మాట్లాడుతూలి పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి సాంకేతిక నైపుణ్యన్నీ ఉపయోగించుకొని పనిచేయాలని, ఎన్నికలు ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు అందరు తమ ఓటుహక్కును ఉపయోగించుకొనే విధంగా వారికి అవసరమైన చర్యలను తీసుకోవాలని సూచించారు. నిబంధనల మేరకు అభ్యర్థుల ప్రతి పైసా లెక్కించాలని అన్నారు. ఎలక్షన్‌కు సంబంధించిన చిన్న సంఘటన జరిగినా, ఫిర్యాది వచ్చిన వీడియోగ్రాఫ్, సీసీ కెమెరాలు, సీసీ కెమెరా ఫుటేజ్ డాక్యుమెంటేషన్ తప్పనిసరిగా ఉండాలని, అధికారులందరూ చాలా జాగ్రత్తగా అప్రమత్తతతో పనిచేయాలని సూచించారు. ప్రతి స్టేషన్ పరిధిలో ఉన్న పోలింగ్ బూత్‌లను ఎల్లపుడు సందర్శిస్తూ, స్థానికులతో సత్సంబంధాలు కలిగి యుండాలని తెలిపారు. అధికారులు ఇన్ఫర్మేషన్ వ్యవస్థను రూపొందించుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిసిపిలు ఎం ఏ బారి, రవీందర్, సీతారాం, ఏసీపీ లు, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, తాసిల్దారులు, కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు, పాల్గొన్నారు.




# నాది ధర్మ పోరాటం

## ఈ పోరాటంలో నాదే

## విజయం : నామ నాగేశ్వరరావు

**-ములకలపల్లి లో ఉత్సాహంగా జరిగిన రోడ్డు షోలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే లు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, రేగా కాంతారావు**



**భద్రాద్రి/ అక్షిత బ్యూరో :**

ఈ ఎన్నికల్లో ధర్మానికి అధర్మానికి మధ్య యుద్ధం జరుగుతుందని ప్రజలు మాత్రం కేసీఆర్ కు మద్దతుగా నిలవాలని నిశ్చయించు కున్నారని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ములకలపల్లిలో కార్యకర్తల ఉత్సాహ పూరిత వాతావర ణంలో జరిగిన రోడ్ షోలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరావు తాటి వెంకటేశ్వర్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తో కలిసి నామ నాగేశ్వరరావు రోడ్ షో లో పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి రథసారథులు అని వారికి అన్ని విధాలుగా అండగా ఉండి కడుపులో పెట్టుకొని కాపాడుకుంటానని తనను మంచి మెజారిటీతో గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ మోసాన్ని ప్రజల్లో ఎండగట్టి ఆ పార్టీకి తగిన గుణపాఠం నేర్పాలని పిలుపునిచ్చారు. ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ మోసాన్ని తెలియజేసి పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కెసిఆర్ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి చైతన్య పరచాలని అన్నారు. ప్రజలతో మమేకమై ఎన్నికల్లో ముందుకు సాగాలని చెప్పారు .కార్యకర్తల ఉత్సా హం చూస్తుంటే తాను మంచి మెజారిటీతో గెలుపొందడం ఖాయమని స్పష్టమవుతుందని చెప్పారు. ఇదే ఉత్సాహంతో గ్రామాల్లో గడప గడపకు తిరిగి ప్రజలను కలిసి వారి ఆలోచ నలతో ఏకమై పనిచేయాలని అన్నారు. తెలంగాణా ప్రయోజ నాలు నెరవేలాలంటే బీఆర్ఎస్ ఎంపీ లు గెలిచి పార్లమెంట్ కు పోవాలన్నారు. జిల్లా వాణిని పార్లమెంట్ లో బలంగా విని పించాలంటే తాను పార్లమెంట్ లో ఉండాలన్నారు. ఈ కార్య క్రమంలో మండల వివిధ గ్రామాల నాయకులు జెట్పీటీసీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## మృతరాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి

చేర్యాల,ఏప్రిల్ 26 అక్షిత ప్రతినిధి: మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి కనకయ్య మాతృమూర్తి బండారి యాదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఇట్టి విషయాన్ని తెలుసుకున్న జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి శుక్రవారం మృతరాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అయన వెంట కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూర్మ ఆగం రెడ్డి , కొమురవెల్లి మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, రాంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రంగు శివ శంకర్ గౌడ్, నాయకులు మంజే మల్లేశం, అంబాల శ్రీనివాస్ గౌడ్, భూమని బాలరాజు,అందె బాబు,తదితరులు ఉన్నారు.



# ఓటర్లను కలిసి ఎంపీ రంజిత్ రెడ్డికి గెలిపించాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేశ్వరరావు

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

శేర్లింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ వెంకటరమణ కాలనీలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు,ఆ కాలనీ అధ్యక్షులు నాగేశ్వరరావు,నాయకులు రాజేష్,తన్నీ రు ప్రసాద్,మహిళా నాయకురాలు లక్ష్మి వారి బృందం ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి గడపకు వెళ్లి చేవెళ్ల ఎంపీగా నిలబడిన రంజిత్ రెడ్డి ని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాల ని వారు కోరారు. ఈ సందర్భంగా పలు అపార్ట్మెంట్లు ఇళ్లలో వాణిజ్య సముదా యాల వద్ద ఓటరులను కలిసి వారికి కరపత్రాలను అందిస్తూ,గత 10 సంవ త్సరాలుగా పార్లమెంట్ అభ్యర్థిగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన మంచి వ్యక్తిగా పేరున్న వ్యక్తి ఎవరు వెళ్లిన కాదన కుండా అన్నా అంటే నేనున్నా మంచి వ్య క్తిత్వం ఉన్న మహామనిషి ని గెలిపించు కొని మనకు కావల్సిన అభివృద్ధిని చే సుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు.ఈరోజు చాలా వరకు వెంకటరమణ కాలనీ గోకుల్ ప్లాట్స్ లోని వందల మంది ఓటర్లు కలిసి తమ అభ్యర్థిని చూపించి



ఇతనికి మీ అమూల్యమైన ఓటు వేయాలని వారు అభ్యర్థిం చారు.ఈ కార్యక్రమంలో వెంకటరమణ కాలనీ గోకుల్ ప్లాట్స్లోని పలువురు చోటా,మోటా నాయకులు మహిళలు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని ఓటర్లను కలిసి వారికి కాంగ్రెస్ పార్టీని గెలిపించినట్లు ఉంటే మనం అనుకున్న 6 సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో పొందవచ్చు అన్నారు. ప్రస్తు తం ఎన్నికల నిబంధనలను అనుసరించి వాటిని మళ్లీ ఎన్నికలయ్యాక ప్రతి ఒక్క రికి పొందేలా చూడాల్సిన బాధ్యత తాము తమ బాసుకి తెలియజేసి మీకు న్యాయంగా అందేలా చూస్తామని ప్రచారంలో పాల్గొన్న నాగేశ్వరరావు పలువురు ఓటర్లకు హామీ ఇచ్చారు.

# నువ్వే గెలుస్తున్నావ్ అన్న ఈటలతో మల్లారెడ్డి మాట

**అక్షితన్యూస్ ఘట్కేసర్ శుక్రవారం26**



బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి మరోసారి చర్చకు తెరలేపారు. మల్కాజ్గిరిలో బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుస్తాడంటూ ఆసక్తికర కామెంట్లు వేశారు. మల్కాజ్గిరి నియోజకవర్గంలో జరిగిన ఓ ఫంక్షన్లో ఈటల రాజేందర్, మల్లారెడ్డి కలుసుకున్నారు. అడిగి మరీ ఈటలతో ఫోటో దిగారు. తప్పక విజయం సాధిస్తావంటూ ఈటలను మల్లారెడ్డి దీవించారు. మల్లారెడ్డి చేసిన ఈ వ్యాఖలు ఇప్పుడు బీఆర్ఎస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.తెలంగాణ ప్రజలకు మాజీ మంత్రి, మేడ్చల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఆయన మాటలు, డైలాగులే కాదు.. ఆయన ఏం చేసినా సోషల్ మీడియాలో ట్రెండింగే. పాలమ్మినా.. పూలమ్మినా.. కష్టపడ్డా.. సక్సెస్ అయినా.. అంటూ అసెంబ్లీలో మల్లారెడ్డి చేసిన ఓ ప్రసంగం ఆయనను సోషల్ మీడియాలో సంచలనంగా మార్చేసింది. మల్లారెడ్డి మైకు పట్టుకున్నాడంటే.. అదిరిపోయే డైలాగులు విసురుతూ సభలో ఉన్నవాళ్లలో ఉత్సాహం నింపటమే కాదు.. నెటిజన్లకు కూడా మంచి స్టఫ్ ఇస్తుంటారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కాదు.. ఎన్నికల సమయంలోనూ వైరైటీ ప్రచారం చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించారు. ఎన్నికల తర్వాత కూడా తన కార్పొరేటర్ అందర్నీ గోవా దుబాయ్ తీసుకెళ్లి ఫుల్ చిల్లవుతూ వార్తలో నిలిచాడు మల్లారెడ్డికాగా ఇప్పుడు ఓ సంచలన ప్రకటన చేసి మరోసారి చర్చనీయాంశంగా మారారు. మల్కాజ్గిరి నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగిన ఈటల రాజేందర్.. విజయంఈటలతో ఓ ఫొటో తీయాలంటూ కోరారు. మళ్లీ ఎప్పుడు కలుసుకుంటానో ఏమో అంటూ ఫోటో తీసుకున్నారు. ఈ క్రమంలోనే.. ఎన్నికల ప్రచారం ఎలా నడుస్తుందని ఈటల అడగటంతో.. మరో మాట చెప్పకుండా డైరెక్టుగా.. నువ్వే గెలుస్తావన్నా.. అంటూ ఎంతో ప్రేమగా చెప్పారు మల్లారెడ్డి. ఈ మాటతో అక్కడున్న వాళ్లందరి ముఖాల్లో నవ్వులు విరబూశాయి మేడ్చల్లో ఎమ్మెల్యేగా మల్లారెడ్డి ఉండగా.. మల్కాజిగిరిలో ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే.. లోక్ సభ ఎన్నికల్లో ఆయన కుమారున్ని బరిలో దింపాలని ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. కాగా.. బీఆర్ఎస్ అధిష్ఠానం మల్కాజ్గిరిలో రాగిడి లక్ష్మారెడ్డిని బరిలోకి దింపింది. అయితే.. రెండు అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉండగా.. ఎంపీ మాత్రం ఈటలే గెలుస్తాడని మల్లారెడ్డి అనటం వెనుక మర్మం ఏమైనా ఉందా మాటవరుసకు ఏమైనా అన్నారా అన్నది మల్లన్నకే ఎరుక.

# విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా బిజెపి నాయకుల ప్రచారం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా శేరిలింగంపల్లి అసెంబ్లీ పరిధిలో గల మియాపూర్ డివిజన్ మక్త విలేజ్ లో బిజెపి నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని , బీజేపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మల్లేష్, నరేష్, హరీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిప్పు.. ముప్పు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

భూసారాన్ని బట్టి పంటలు వేసుకోవాలని తెలంగాణ సర్కార్ రైతులకు అవగాహన కల్పిస్తున్నది. ఏటా ఒకే రకమైన పంటలతో భూసారం తగ్గి పంట దిగుబడిపై ప్రభావం పడుతుందని సూచిస్తున్నది. వరికి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రైతులకు శిక్షణ ఇస్తున్నది. యాసంగిలో వరి కోతల అనంతరం కొయ్యలను కాల్చడం వల్ల కలిగే నష్టాలపై వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. భూసారం కోల్పోకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, యాజమాన్య పద్ధతులను తప్పక పాటించాలని సూచిస్తున్నారు. నిర్లక్ష్యం చేయ డం, అనాలోచితంగా వ్యవహరించడంతో పంట దిగుబడి తగ్గిపోతుంది. వరి కోతల తరువాత మిగిలిన కొ య్యలను కాల్చి బూడిద చేయడంతో ఏ మాత్రం ప్ర యోజనం ఉండదు. పొలంలో వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో భూమి విపరీతంగా వేడెక్కి భూసారం కోల్పోయే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

**దెబ్బతింటున్న ఖనిజ లవణాలు..**

గతంలో వరి పంటను కొడవళ్లతో మొదళ్ల దాక కోసేవారు. కోత తరువాత గడ్డిని పశుగ్రాసం కోసం కుప్పలు కుప్పలుగా నిల్వ చేసేవారు. క్రమంగా సాగు విధానంలో అనేక మార్పులు వచ్చాయి. పశువుల సంఖ్య తగ్గిపోవడంతోపాటు కూలీల సమస్య ఉత్పన్నమైంది. దీంతో వ్యవసాయంలో యాంత్రీకరణకు ప్రాధాన్యత పెరిగింది. మిషన్తో వరి కోతలు చేయడంతో కొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నాయి. పొలం దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయన్న నెపంతో వరి కొయ్యలతోపాటు గడ్డిని సైతం పొలంలోనే కాలుస్తున్నారు. దీంతో భూమిలో సహజ సిద్ధంగా ఉండే నత్రజని, ఫాస్ఫరస్ వంటి పోషకాలు తగ్గుతున్నాయి. ఫలితంగా పంట దిగుబడిపై ప్రభావం పడుతున్నది. భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు మంటలో కాలిపోవడంతో పంటకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటున్నాయి.

**ప్రకృతి సమతుల్యతకు విఘాతం..**



వరి కొయ్యలను కాల్చడంతో ఒక్కోసారి జీవరాసుల ప్రాణాలకు హాని జరిగే అవకాశాలూ ఉంటాయి. ముఖ్యంగా పొలాల్లో తిరిగే పాములు, ఉడుములు, నెమళ్లు, తొండలు, పశుపక్ష్యాదులు చనిపోయే ప్రమాదం ఉంటుంది. తద్వారా ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది. పొలాల గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చె ట్లు కాలిపోవడంతో పర్యావర ణం దెబ్బతింటుంది. గాలి, నేల కలుషితమవుతుంది. పంటలకు మేలు చేసే మిత్ర పురుగులు మరణిస్తాయి.

**పొలంలోనే కలియదున్నాలి..**

సరైన అవగాహన లేక రైతులు కొయ్యలను కాల్చి భూమికి హాని కలిగిస్తున్నారు.అవగాహనతో మెలగడం లేదు. వరి కొయ్యలను పొలంలో కలియదున్నడంతో కలిగే ప్రయోజనాలను గ్రహించలేకపోతున్నారు.కొయ్యలను కలియదున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుంది. దున్నే ముందు తప్పనిసరిగా సింగిల్ సూపర్ ఫాస్పేట్ చల్లితే కొయ్యలు ఎరువుగా మారి పంట దిగుబడి పెరుగుతుంది. రసాయన ఎరువుల వాడకం తగ్గుతుంది. సేంద్రియ కర్బన శాతం పెరిగి 5 నుంచి 10 శాతం వరకు దిగుబడులు పెరిగే అవకాశాలు ఉన్నాయి.

**ఎస్ పద్మ**
**వ్యవసాయశాఖ అధికారి, రామన్నపేట**

# ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఓట్లకే తప్ప ఎన్నికల బరిలో పోటీకి పనికిరారా...?

## -ఖమ్మం కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎంపీ అభ్యర్థి మద్దిశేటి అజయ్ బాబు (ఎర్రప్ప)



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు క్రైస్తవులు ఓట్లకే తప్ప ఎన్నికల బరిలో పోటీకి పనికిరారా...? అని ఖమ్మం కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎంపీ అభ్యర్థి మద్దిశేటి అజయ్ బాబు (ఎర్రప్ప) ప్రశ్నించారు. నిన్న ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎంపీ అభ్యర్థి మద్దిశేటి అజయ్ బాబు (ఎర్రప్ప) మాట్లాడుతూ 70 మంది స్వతంత్ర అభ్యర్థులు ఈ లోకసభ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థులుగా నామినేషన్ వేయడం చాలా సంతోషకరంగా ఉందని గెలుపు ఓటమి అనేది ప్రజలే నిర్ణయిస్తారు. ఇన్ని సంవత్సరాలు కూడా అగ్రకులాలే పరిపాలించాయి. ఒకసారి బహుజనులకు అవకాశం ఇచ్చి చూడాలన్నారు. బలం ధనం కులం కలిగిన వ్యక్తులే ఆ మూడు పార్టీలకు అవసరం. లోకసభ ఎన్నికలలో బిజెపి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు అగ్రకులాల అభ్యర్థులుకు అవకాశం ఇచ్చారు కానీ అణగారినా కులాలకు ఎందుకు అవకాశం ఇవ్వట్లేదన్నారు. దళిత బహుజనులు అంటే మీకు అంత చులకన ? ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఓట్ల వెయ్యడానికే తప్ప రాజకీయంలో పోటీ చేయడానికి పనికిరారా... ఇదెక్కడి న్యాయం ? ఓట్లు కూడా ఆ మూడు పార్టీలు ఆ సామాజిక వర్గాన్ని అడిగి వేసుకుంటే బాగుంటుంది కదా !దళిత ఓట్లు ఎందుకని ఎద్దేవా చేశారు. ఓట్లు మాయి సీట్లు మీకా ? ఇప్పటికైనా దళిత బహుజన సోదరులారా మేల్కోండి. పార్టీలలో చాలాకాలం కష్టపడి పనిచేసిన వ్యక్తులు ఉన్నారు. వారిని వదిలేసి చుట్టం చూపుగా వచ్చే పోయే వారిని లోకసభ పోటీలలో ఎంపీ అభ్యర్థులుగా ప్రకటించడం ఎంతవరకు కరెక్టు అనేది కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ ఆలోచించాలని అన్నారు. బిజెపి మళ్ళీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తాం అన్నటం ఎంతవరకు కరెక్ట్ క్రిస్టియన్లకు ముస్లింలకు ఓటు హక్కు రద్దు చేస్తామని అలాగే రిజర్వేషన్ తీసేస్తామని అలాంటి వారిని ఓడించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి మల్లు నందిని రాయల నాగేశ్వరరావు లాంటి సీనియర్ నాయకులను కాదని పార్టీని నమ్ముకున్న వ్యక్తులను కూడా కాదని ముక్కు మోహం తెలియని వరంగల్ జిల్లా కు చెందిన రామసహాయం రఘురాంరెడ్డిని లోకసభ ఎంపీ అభ్యర్థిగా ఎన్నుకోవడం వెనక ఉద్దేశమేంటని అన్నారు. కులం పేరుతో ప్రాంతం పేరుతో మతం పేరుతో చేసే రాజకీయం పార్టీలు పార్టీలే కాదు. ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ ఒకసారి ఆలోచించి పార్టీని చూసి కాదు వ్యక్తిని చూసి ఓట్టు వెయ్యాలని కాంగ్రెస్ పార్టీ రెబల్ ఎంపీ అభ్యర్థి మద్దిశేటి అజయ్ బాబు (ఎర్రప్ప) పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఎండిఎఫ్ నేత వేములపల్లి తిమోతి బియంపి జిల్లా అధ్యక్షుడు మట్టి తిమోతి టివై జేఏసీ నేత స్టాలిన్ పాల్గొన్నారు.

# నల్ల నరసింహారెడ్డి కళాశాలలో వరల్డ్ ఐపి డే కార్యక్రమం జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించిన అధ్యాపకులు




**అక్షితన్యూస్ ఘట్కేసర్ శుక్రవారం26**

ఘట్కేసర్ మండల్ చౌదరిగూడ నల్ల నరసింహ రెడ్డి కళాశాల లోని ఐ ఎస్ టి న్యూ ఢిల్లీ సంయుక్తంగా అధ్యాపకుల నైపుణ్య అభివృద్ధి కార్యక్రమము వరల్డ్ ఐపి డే కార్యక్రమం శుక్రవారం ఘనంగా మొదలయ్యాయి ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు మేధోసంపత్తి హక్కులు మరియి స్థిరమైన అభివృద్ధి కళాశాల డైరెక్టర్ డా సివి కృష్ణ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి లక్షలు గురించి వివరించారు కన్వీనర్ డా. కృష్ణ మోహన్ చిన్నల మాట్లాడుతూ ఐ పి ఆర్ ప్రాముఖ్యత మరియు సాధించే విధానాన్ని వివరించారు కో-కన్వీనర్ మరియు సర్టిఫైడ్ ట్రైనర్ డా. టి. పవన్ కుమార్ మేధోసంపత్తి హక్కులు ఫైలింగ్ వివరాలు వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల డీన్లు డాక్టర్ జనార్దన్ రాజు డా టి రవీందర్ రెడ్డి మరియి టిపిఓ కె శ్రీకాంత్ మరియు అధ్యపకాలు మరియు విద్యార్థులు పాల్గున్నారు...

# వెంకటేశ్వర స్వామీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేవెళ్ళ పార్లమెంట్ ప్రచారం ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సాయి బాబా.....

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో సాయంత్రం శ్రీ వెంకటేశ్వర స్వామీ దేవాలయంలో సాయంత్రం 6 గంటల కి స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పార్టీ శ్రేణులలో కలసి సాయిబాబా బాణసంచా కాల్చి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయండి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను గెలిపించండి అని ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం పాదయాత్రగా నిర్వహించడం జరుగింది కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు చెన్నం రాజు,వార్డ్ మెంబర్లు జంగయ్య, సతీష్ ముదిరాజ్, నరేష్, అంజమ్మ ఏరియా కమిటీ మెంబర్లు రాజు ముదిరాజ్, అశోక్ యాదవ్, జగదీశ్, గుర్ల తిరుమలేశు మరియి బూత్ ఇంచార్జిలు బూత్ కమిటీ సభ్యులు మరియు ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగింది.



# భువనగిరి పార్లమెంటు (సిపిఐఎం) అభ్యర్థి ఎండి జహంగిర్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**





భువనగిరి సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో సిపిఎం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జెల్లలపెంటయ్య రామన్నపేట వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ లు మాట్లాడుతూ నిజాయితీతో ప్రజల కోసం పనిచేసే వ్యక్తి ఎండి జహంగీర్ అని ప్రస్తుతం పార్లమెంటు భువనగిరి స్థానానికి ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఇతర పార్టీల అభ్యర్థులు వ్యక్తిగత ప్రయోజనాలు తప్ప ప్రజాసేవ చేయరని అదే సిపిఎం అభ్యర్థికి ఓటేస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై మరింత ఉద్యమం చేస్తాడని అలాంటి అభ్యర్థికి ఓటు వేసి పార్లమెంటుకు పంపాలని ప్రజలను కోరారు కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ అభ్యర్థులు ఓట్లను కొనుగోలు చేసి ఎన్నికల్లో విజయం సాధించాలని చూస్తున్నారని అలాంటి అవకాశవాద పార్టీల అభ్యర్థులను ఓడించి సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ని గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధి హామీ,వ్యవసాయ కూలీల వద్దకు వెళ్లి జహంగిర్ కు ఓట్లు వేయాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి బండ జగన్మోహన్ రెడ్డి, తాజా మాజీ వార్డు సభ్యులు నాగటి మహేష్ సిపిఎం నాయకులు నేమనంది లింగయ్య, బోయిని మల్లేష్,ఏబూషి రవి, బల్లెం సత్తయ్య, మానుపాటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గోవిందమాంబ విగ్రహ ప్రతిష్టామహోత్సవం

## విగ్రహ ప్రతిష్టామహోత్సవానికి పోటెత్తిన భక్తులు

## శాస్త్ర యుక్తంగా ప్రతిష్టా మహోత్సవం నిర్వహించిన వేద పండితులు

**కోదాడ అక్షిత ప్రతినిధి**







చిలుకూరు మండలం కేంద్రం లో స్థలదాత పమ్మి బ్రహ్మయ్య చారి ఈశ్వరమ్మ, ఆలయ మఠాధిపతులు విగ్రహ దాతలు పమ్మి పిచ్చయ్య చారి గురువమ్మ కుమారులు పమ్మి ఉపేంద్ర చారి లక్ష్మీ ప్రసన్న పమ్మి నాగ బ్రహ్మచారి గాయత్రి మరియు పమ్మీ పోతులూరిరాచారి పమ్మి వేణుమాధవ్ పవన్ కుమార్ ల సహకారంతో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని శుక్రవారం వారి చేతుల మీదుగా ఆవిష్కరణ అంగరంగ వైభోగంగా నిర్వహించారు. వేద పండితులు ఉదయం ఐదున్నర గంటల నుండి మంగళ తోరణం విఘ్నేశ్వర పూజ నవగ్రహ మంటపారాధన మనుమయ పంచ బ్రహ్మల పూజ సర్వదేవతార్చన అష్టలక్ష్మి అమ్మవారి కుంకుమార్చన తదితర పూజా , వేద పట్టణము సకల దేవత యజ్ఞములు పమ్మీ బ్రహ్మయ్య చారి వారి శిష్య బృందం విశ్వ బ్రాహ్మణోత్తములచే కార్యక్రమాలు నిర్వహించారు .అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని దాత వెగళం రాము జ్యోతి తిప్పర్తి శ్రీనివాస చారి సంధ్య అన్న నూరి శంకరాచారి శ్రావణి సహకారంతో అన్నదానం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

# పేదింటి పెళ్లిళ్లకు పెద్దన్న లాగా ఆదుకుంటున్న.... శివకుమార్ గౌడ్





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కోడూరి శివకుమార్ గౌడ్ గ్రామంలో పేద కుటుంబంలో పుట్టిన ఎవరైనా సరే ఆడపడుచుల పెళ్లిళ్లకు పుస్తె మెట్టెలు. ఆర్థిక సహాయం ఏదో ఒకటి చేసి ఆ నిరుపేద కుటుంబానికి ఆర్థికంగా చేయూతనిచ్చి ఇంటికి పెద్దన్న గా ఉంటాడు. శుక్రవారం కొన్నే గ్రామానికి చెందిన పిట్టల ఇస్తారి శ్యామల కూతురి వివాహానికి, గొల్లపెల్లి రాజమణి బాలయ్య కూతురు వీరిద్దరి కూతుర్ల పెళ్లిళ్లకు హాజరై వధూవరులను ఆశీర్వదించి ఆర్థిక సాయం చేశారు. ప్రేమతో ఆర్థిక సహాయం చేసిన కోడూరి శివకుమార్ గౌడ్కు అమ్మాయిల కుటుంబాలు కృతజ్ఞతలు తెలుపుతూ నిండు నూరేళ్లు జీవించాలని దీవించారు. ఈ కార్యక్రమాలలో పట్నం శట్టి భద్రయ్య పశుల సూరి పశుల కమలాకర్ నాగపురి బిక్షపతి బాలరాజ్ యాట మహేష్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురామరెడ్డికి డప్పు బహుకరించిన కోరిపల్లి శ్రీను

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయనకు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ దండోరా డప్పును బహుకరించి అభ్యర్థితో దండోరా వేయించి ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. రఘురామరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ జాతీయ అధ్యక్షులు వేముల బలరాం మాదిగ రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ఆదేశాలనుసారం తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు. మాదిగ కులాలకు కాంగ్రెస్ పార్టీ తగిన ప్రాధాన్యత కల్పిస్తూ రాష్ట్రంలో మాదిగలకు కార్పోరేషన్ ఏర్పాటు చేయటం హర్షించదగ్గ విషయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. వంద రోజులో ఎస్సీ వర్గీకరణ చేస్తానని గద్దెనెక్కిన బిజెపి పార్టీ మాదిగ మాదిగ ఉప కులాలను విస్మరించి ఎన్నికల పబ్బంగు కట్టుకోవడం కోసం మళ్లీ వర్గీకరణ అంశాన్ని తీసుకొచ్చి మాదిగల మోసం చేస్తున్నా మోడీని ఓడించి గద్దదింపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పడిశాల వెంకన్న మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుప్పల్లి శ్రీనివాస్ మాదిగ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సకుర్తి కోటేశ్వరరావు మాదిగ ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి దేవరకొండ కిరణ్ మాదిగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దుప్పటి ప్రకాష్ బాబు మాదిగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతిని కనకపుడి వీరస్వామి మాదిగ జిల్లా ప్రచార కార్యదర్శి భరత్ మాదిగ ఖమ్మం నియోజకవర్గం ఇంచార్జి బొడ్డు వెంకయ్య బాబు మాదిగ మదిర నియోజకవర్గ ఇన్చార్జి తడికమల్ల కాటమయ్య మాదిగ వైరా నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు గురవయ్య మాదిగపాలేరు నియోజకవర్గ ఇన్చార్జి కొండ వెంకన్న మాదిగ పాలేరు నియోజకవర్గ నాయకులు కొన్ని వెంకట్ నారాయణ మాదిగ పాలేరు నియోజకవర్గ నాయకులు కుక్కల కృష్ణ మాదిగ ఖమ్మం నగర కన్వీనర్ చెరుకుపల్లి చిన్న భద్రయ్య మాదిగ కూసుమంచి మండల అధ్యక్షులు జంగం వెంకయ్య మాదిగ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు రాజు మాదిగ కొమ్ము రాజేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్నను కలిసిన కాంగ్రెస్ యూత్ నాయకులు....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లా పట్టభద్రుల ఎం ఎల్ సి అభ్యర్థిగా ఎన్నిక అయినటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్నను... శుక్రవారం బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు నల్లగోనివేణు గౌడ్, మచ్చ సందీప్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాం క్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వచ్చే ఎ మ్మెల్సీ ఎన్నికలలో మల్లన్న గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు.



## అభ్యర్థులకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా కలెక్టరేట్ లోని ఆర్. ఓ.కార్యాలయం లో శుక్రవారం కొనసాగుతున్న స్క్రూటినీ ప్రక్రియ... స్క్రూటినీ లో అవలంబించనున్న విధానాలను నామినే షన్ వేసిన అభ్యర్థులకు తెలియజేసిన రిటర్నింగ్ అధికా రి పి. ప్రావీణ్య, ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజే యాలని అభ్యర్థులకు సూచించిన కలెక్టర్ ప్రావీణ్య

## ఓటర్ స్లిప్పుల పంపిణిని పరిశీలించిన తహసీల్దార్ హరిబాబు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో ఓటర్ల స్లిప్పుల పంపిణి పనులను స్థానిక తహసీల్దార్ ఎన్. హరిబాబు శుక్రవారం పరిశీలించారు. పట్టణంలోని పోలింగ్ కేంద్రాలైన 92, 93, 94 అశోక్ నగర్ బిఎల్ఓలు ఇంటింటికి తిరిగి ఓటర్ స్లిప్పులు పంపిణి చేస్తున్నారా లేదా అని తహసీల్దార్ పరిశీలించారు. మిర్యాలగూడ పట్టణంలోని 89 పోలింగ్ కేంద్రాల పరిధిలో 90,829 మంది, మండల పరిధిలోని 65 పోలింగ్ కేంద్రాల్లో 54,469 మంది ఓటర్లకు స్లిప్పులు అంద జేసే కార్యక్రమంలో బిఎల్ఓలున్నారని తెలిపారు.

## కొమ్మూరి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**చేర్యాల,ఏప్రిల్ 26 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణ మరియు మండలంలోని పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేసి, శుక్రవారం జనగామ డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలో చేస్తున్న పథకాలకు ఆకర్షితులై భారీగా చేరుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అందించే ప్రతి పథకాన్ని అర్హులైన పేదలందరికీ అందిస్తూ, బిఆర్ఎస్ పార్టీ చేసిన తప్పులు కాంగ్రెస్ పార్టీ చేయకుండా ప్రజలకు సేవ చేస్తామని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ముస్త్యాల కిష్టయ్య, కందుకూరి ఉపేందర్, బొడిగం చంద్రారెడ్డి, అడ్వకేట్ భూమిగారి మనోహర్, తాటికొండ సదానందం, మల్లిగారి సూరయ్య, బండ అశోక్, ముస్త్యాల కిషోర్, గణపురం బాలస్వామి, గణపురం కళాధర్, కాశేగుడిసెల గ్రామ మాజీ సర్పంచ్ సమీర్, షేక్ బాబా, పోరండ్ల వెంకటేశ్వర్లు, బండి శీను తదితరులు ఉన్నారు.

### వాహనాల తనికిలో లక్ష 21 వేల నగదు పట్టివేత

చేర్యాల,ఏప్రిల్ 26 అక్షిత ప్రతినిధి: చేర్యాల సిఐ శ్రీను, ఎస్ఐ దామోదర్ పోలీస్ సిబ్బంది తో కలసి శుక్రవారం మండల పరిధిలోని ముస్త్యాల క్రాస్ రోడ్ వద్ద సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా గట్టు విజయ్, సిద్దిపేటకు చెందిన తన వాహనంలో ఎలాంటి ఆధారాలు లేకుండా 1,21,200/- వేల రూపాయలు తీసుకొని వెళ్ళుచుండగా సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చేర్యాల సిఐ మాట్లాడుతూ జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం లోక్ సభ ఎన్నికల సందర్భంగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని, 50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. పట్టుబడిన నగదును జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ సెల్ లో డబ్బులు డిపాజిట్ చేయడం జరుగుతుందని, సంబంధిత బాధితులు సరియైన ఆధారాలు తీసుకొని వెళ్లి డబ్బులు రిలీజ్ చేసుకోవాలని సిఐ సూచించారు.

# శ్రీనివాస్ ఆక్రమణలో శిఖం భూమి






## 16 ఎకరాలుగా సర్వేలో వెల్లడి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని చెరువు శిఖం భూమి 16 ఎకరాలు ఆక్రమణకు గురైందని శుక్రవారం నిర్వహించిన సర్వేలో తెలిందని స్థానిక ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు, తహసీల్దార్ ఎన్. హరిబాబులు తెలిపారు. అదే గ్రామానికి చెందిన డి. శ్రీనివాస్ అనే వ్యక్తి చెరువు ఆక్రమణకు గురవుతుందని లోకాయుక్తకు ఫిర్యాదు చేయడం జరిగిందని లోకాయుక్త ఆదేశాల మేరకు నీటిపారుదల శాఖ కోరడంతో ఆర్ఐ తాగుర్ రామకృష్ణ, సర్వేయర్ ఎండి. ఖదీర్ సర్వే నిర్వహించి చెరువు శిఖం 25.07 ఎకరాలండగా అందులో 16 ఎకరాలు ఆక్రమణకు గురైందని అందులో 12.32 ఎకరాలు సాగులో ఉందని సర్వే తెల్చిందని తెలిపారు. నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి ఫుల్ ట్యాంక్ లెవెల్(ఎఫ్టీఎల్) ఏర్పాటు చేశారు. అలుగుకు మరమ్మతులు చేయడం వల్ల ఏఫ్టీఎల్ సాధ్యమైందని వారన్నారు. సర్వేలో ఆక్రమణ గుర్తించి భూమి చుట్టు కంచె తవ్వాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించామన్నారు. సర్వేలో నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ, ఎఇలున్నారు.

# ఓట్ల లెక్కింపు కేంద్రాలు స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాటు పనులను పరిశీలించిన అధికారులు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న లోకసభ సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలు స్ట్రాంగ్ రూమ్ ల ఏర్పాటు పనులను ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి. కోల్టే పోలీస్ పరిశీలకులు చరణ్ జిత్ సింగ్ లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ విపి గౌతమ్ పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఖమ్మం లోకసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల లెక్కింపు కేంద్రాన్ని స్ట్రాంగ్ రూంల ఏర్పాట్లు కళాశాలలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఎన్నికల లెక్కింపు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ కోసం ఏర్పాటు చేసే గదులను పరిశీలించి పార్కింగ్ సదుపాయాలతో పాటు భద్రతాపరమైన అంశాలను పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు. లెక్కింపు టేబుళ్ల కూర్పు అధికారులు అభ్యర్థులు ఏజెంట్ల ప్రవేశం ఇవిఎం ల కదలికలపై సూచనలు ఇచ్చారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. సీసీ కెమెరాలు లైటింగ్ బ్యారికేడ్లు పార్కింగ్ మీడియా సెంటర్ అన్ని వసతులు కల్పించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కు చేపట్టిన చర్యలు పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ లలో ఇవిఎం ల భద్రతకు ర్యాక్ లను పరిశీలించి ఆయా సెగ్మెంట్ల ఇవిఎం లు పట్టేంత సంఖ్యలో ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్లకు ఒక్కో సెగ్నెంట కు ఒక్కో కలర్ కోడ్ పెట్టి ఆ అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించిన ఫ్లెక్సీలు, ఇవిఎం రవాణా సిబ్బంది టీ షర్టులు అదే కలర్ లో ఉండి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జనరేటర్ సదుపాయం ఉండాలని అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని అన్నారు. లెక్కింపు ప్రక్రియ, భద్రతా చర్యల గురించి సూచనలు చేశారు. ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు బి సత్యప్రసాద్ డి మధుసూదన్ నాయక్ ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్ యువరాజ్ మిర్నల్ శ్రేష్ఠ శిక్షణ ఐపీఎస్ పి మౌనిక జిల్లా రెవిన్యూ అధికారిణి రాజేశ్వరి ఆర్డీవోలు గణేష్ రాజేందర్ ఎస్ఇ ఆర్ అండ్ బి శ్యామ్ ప్రసాద్ ఎస్ఇ ట్రాన్స్కో సురేందర్ ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు జిల్లా పౌరసరఫరాల అధికారిణి శ్రీలత అధికారులు తదితరులు ఉన్నారు.

